నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
సోమవారం
19.01.2026

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 18 :**

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని నారాయణఖేడ్ తెదేపా పట్టణ అధ్యక్షుడు అర్థం విశ్వనాథం అన్నారు ఆదివార నారాయణఖేడ్ పట్టణంలోని కరస్ గుత్తి మార్గంలో ఎస్ . వి.ఎస్ ఏజెన్సీ లో ఎన్టీ రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళాలు అర్పించారు ఈ సందర్భంగా అర్థం విశ్వనాథం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి , సామాజిక విప్లవనికి నంది వేసిన మహానేత అన్నారు రెండు రూపాయలకు కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా పేద కుటుంబల లో వెలుగులు నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డును ప్రకటించాలని ఆయన అభిమానులు కోరుతున్నారు అనంతరం తెదేపా పార్టీ తరపున నారాయణఖేడ్ నియోజక వర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమలు నిర్వహించడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్రశీ లో తెదేపా పార్టీ ముందుకు వచ్చేలా పార్టీ కార్యకర్తలు సైనికుల పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తెదేపా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 18 :**

నారాయణఖేడ్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వివిధ అవసరాల నిమిత్తం మొత్తం రూ.75 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు కమిటీ అధ్యక్షులు వసీం ఖతీబ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఖేడ్ పట్టణంలోని రౌష్ని పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వసీం ఖతీబ్ మాట్లాడుతూ, విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన షకీర్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం, వివాహ అవసరాల నిమిత్తం రూ.20 వేలతో పాటు వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల సహాయం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు ఎం.డి. ఫెరోజ్, అక్బర్ ఖాన్, కార్యదర్శి షారుఖ్ ఖాన్, సహాయ కార్యదర్శి ఎం.డి. ఇషాక్ సాబ్, కోశాధికారి ముక్రం ఖాన్, ముజీబ్, ఇమ్రాన్, సలహాదారు ఇస్మాయిల్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మాఘ అమావాస్య ప్రత్యేక పూజల

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 18 :**

మాఘఅమావాస్య సందర్భంగా నారాయణఖేడ్ పట్టణ కాశీనాథ్ శివ స్వాములు, సంజీరావుపేట శివ స్వాములు ఆదివారం బోరంచ మంజీరా నదిలో స్నానం ఆచరించి సంగమేశ్వరునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రసిద్ధి పుణ్యక్షేత్రం బోరెంచ అమ్మవారి దర్శనం చేసుకొని సాంబశివ ఆలయంలో భజన, మహా హారథి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ మాఘ మాసంలో శివారాధన అత్యంత పరమ పవిత్రమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ చిత్తారమ్మ దేవి జాతర మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కి ఆహ్వానం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం లో వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి మరియు కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ల కులి ఆహ్వాన పత్రికను శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్ బాలరాజ్ గారు, ఎం పెంటా రెడ్డి , జీ నరసింహా , సత్తయ్య , ఆర్ నరసింహ, కూన వంశీ గౌడ్ పాల్గొన్నారు.



# మేడారంమహాజాతరకు భారీ ఏర్పాట్లు

# 21 శాఖలు 42 వేల మంది సిబ్బంది

- సమ్మక్క, సారలమ్మ జాతరకు
- ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు
- తుది దశకు చేరుకున్న జాతర ఏర్పాట్లు- 42 సెక్టార్లలో పని విభజన
- మొబైల్ - నెట్ వర్క్ కోసం 33 మొబైల్ టవర్లు- 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్ల ఏర్పాటు
- 42 పరిపాలనా జోన్లు
- క్షేత్ర స్థాయిలో సమీక్ష నిర్వహణలో అధికార యంత్రాంగం నిమగ్నం
- మేడారం జాతర కోసం 21 శాఖలకు - చెందిన 42,027 మంది సిబ్బంది
- మిషన్ భగీరథ ద్వారా తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు
- మొత్తం1,418 ఎకరాల విస్తీర్ణంలో
- 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం
- జంపన్నవాగులో స్నానాలు చేసే భక్తులకోసం 119 డ్రెస్సింగ్ రూములు

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర 2026కు తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. కోట్లాది భక్తులు తల్లుల దర్శనానికి వచ్చే ఈ మహా పర్వంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్త కుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు రాష్ట్ర మంత్రులు, అధికార యంత్రాంగం మేడారంలోనే బస చేస్తూ, క్షేత్ర స్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం, సక్రమ దర్శనం ప్రథమ ప్రాధాన్యతగా మారింది. ఈ సారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో, ఎక్కడా ఇబ్బందులు లేకుండా సమగ్ర ప్రణాళికతో పని చేస్తున్నారు.

**మేడారం జాతర కోసం 21 శాఖలకు చెందిన 42,027 మంది సిబ్బంది**




మేడారం జాతర కోసం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది ఈ పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. వీరికి అదనంగా 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు.

**42 సెక్టార్లలోపనివిభజన మొబైల్ నెట్ వర్క్ కోసం 33 మొబైల్ టవర్లు**

మొబైల్ నెట్ వర్క్ కు ఎలాంటి అంతరాయం కల గకుండా 27 శాశ్వత టవర్లతో పాటు తాత్కాలిక పద్ధతిలో 33 మోబైల్ టవర్లను, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్ కు జిల్లా స్థాయి అధికారి ఇంచార్జ్ గా వ్యవహరిస్తారు. ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారి భాద్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**మొత్తం1,418 ఎకరాలవిస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలుసిద్ధం**






విస్తృతంగా రోడ్ల విస్తరణ,పార్కింగ్భక్తుల రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా మొత్తం 525 చోట్ల రహదారి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. జాతరకు ఉపయోగపడే కొత్త రోడ్లు, మరమ్మత్తులు, కల్వర్టులతో రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వాహ నాల రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు.5,482 తాగు నీటినల్లాలు తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా నిరంతం తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 5,482 తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి భక్తులకు శుద్ధమైన నీటిని అందిస్తున్నారు.

**జంపన్నవాగులో స్నానాలు చేసే భక్తులకోసం119 డ్రెస్సింగ్ రూములు**

జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేసే భక్తుల కోసం 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు.మరుగుదొడ్లు, టాయిలెట్స్ ఏర్పాటు285 బ్లాకుల్లో 5700 టాయిలెట్లను సిద్ధం చేశారు. వీటికి అదనంగా మొబైల్ టాయిలెట్స్ ను అందుబాటు లోకి తేనున్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 5 వేల మంది సిబ్బందిని, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషిన్లు, 12 జేసీబీ, 40 స్వచ్ఛ ఆటోలు, 16 డోజర్లను రంగంలోకి దింపారు. జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా టీజీఎన్‌పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్ ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా 350 మంది సిబ్బందిని నియమించారు.

# మేడారంలో సీఎంరేవంత్ పర్యటన

## - ఏర్పాట్ల పరిశీలన

- మంత్రులతోకలిసిబస్సులోజంపన్న వాగు పరిశీలన
- నడుచుంటూహరిత హోటల్ఎకువెళ్లిన ముఖ్యమంత్రి



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మేడారం జాతరఏర్పాట్ల ను సీఎం రేవంత్ పరిశీలించారు. ఆదివారం సాయంత్రం మేడారం వెళ్లిన సీఎంబస్సులో మంత్రులతో కలిసి వెళ్లి ఏర్పాట్లను గురించి తెలుసుకున్నారు.మేడారంలో జాతర ఏర్పాట్లకు సంబంధించి దగ్గరుండి వివరాలు తెలుసుకున్నారు సీఎం. పోలీస్ కమాండ్ కంట్రోల్ లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల పనితీరు పర్యవేక్షించారు. సీసీ కెమెరాలు,ఎఐ టెక్నాలజీ పనితీరును ముఖ్యమంత్రికి వివరించారు పోలీస్ ఉన్నతాధికారులు.

**మంత్రులతో కలిసి బస్సులో జంపన్న వాగు పరిశీలన**

ఆ తర్వాత మంత్రులతో కలిసి బస్సులో జంపన్న వాగు పరిశీలనకు వెళ్లారు సీఎం రేవంత్ . మేడారం జంపన్న వాగు సర్కిల్ వరకు జాతర ఏర్పాట్లను పరిశీలను పరిశీలించారు. మేడారం వై జంక్షన్ఎలో మంత్రులతో కలిసి ఫోటోలు దిగారు. వై జంక్షన్ డెవలప్ఎమెంట్ఎలో భాగంగా ఆదివాసి సంస్కృతి పల్లె వాతావరణన్ని ప్రతిబింభించేలా విగ్రహాలు, వాటర్ ఫౌంటెన్ అభివృద్ధి చేసింది ప్రభుత్వం. కొత్తగా అభివృద్ధి చేసిన వై జంక్షన్ ప్రాంత వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం.. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

- మరో కీలకమైన ఎన్నికల సమరానికి.. సంసిద్ధం
- ముందువరసలో ఉన్న అధికార కాంగ్రెస్ రిజర్వేషన్లు కూడా ఖరారు
- జిల్లాల పునర్విభజనకు కూడా కేబినెట్ ఆమోదం

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**




తెలంగాణలో మరో కీలకమైన ఎన్నికల సమరానికిసమయం దగ్గరపడుతోంది. ఇప్పటికే గ్రామపోరులో గర్జించిన ప్రధాన పార్టీలు ఇప్పుడు పురపాలికల్లోనూ సత్తాచాటేందుకు ఉవ్విళ్లూరుతున్న నేపథ్యంఈ విషయంలో అధికారపార్టీగా ముందువరసలో ఉన్న అధికార కాంగ్రెస్ రిజర్వేషన్లు కూడా ఖరారు చేసి, కదనరంగంలోకి దూకేసినట్టే కనిపిస్తోంది.రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. జిల్లాల పునర్విభజనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రిటైర్డ్ జడ్జీతో కమిషన్ ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కేబినెట్‌లో 18 అంశాలపై చర్చ జరిగింది. మేడారంలో శాశ్వత భవనాల నిర్మాణాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది

# మేడారం వెళ్తున్నారా? సీఎం రేవంత్ రెడ్డి

# పర్యటనతో ట్రాఫిక్ ఆంక్షలు?

- మేడారం వెళ్ళే వారికి ఆ మార్గంలో అనుమతి లేదండోయ్!
- ఆసియానే అతిపెద్ద జాతర, గిరిజన కుంభమేళా ఐన మేడారం
- మేడారానికి సీఎం రేవంత్ రెడ్డి రాకతో ట్రాఫిక్ ఆంక్షలు
- తిరుగు ప్రయాణంపై కూడా వాటిపై  ఇల ఆంక్షలు తప్పనిసరి
- తాడ్వాయి మీదుగా ప్రవేశం లేదని  ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్





(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర, గిరిజన కుంభమేళా అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఇంకా 10 రోజుల సమయమే ఉంది. ఈ క్రమంలో మేడారంలో పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. మంత్రి సీతక్క స్వయంగా అక్కడే ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారు. రేపు మేడారంలో అమ్మవార్ల గద్దెల ప్రాంగణాన్ని తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు.

**మేడారానికి సీఎం రేవంత్ రెడ్డి రాకతో ట్రాఫిక్ ఆంక్షలు**

నేడు సాయంత్రమే సీఎం రేవంత్ రెడ్డి మేడారం చేరుకొని అక్కడే మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మేడారం వచ్చు భక్తులకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. అసలే ఆదివారం, సీఎం పర్యటన నేపథ్యంలో మేడారం జాతరకు వెళ్ళే భక్తులు తప్పనిసరిగా ట్రాఫిక్ ఆంక్షలు తెలుసుకోవాలని అంటున్నారు.

**మేడారం వెళ్ళే వారికి ఆ మార్గంలో అనుమతి లేదండోయ్!**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటన నేపథ్యంలో, ఆదివారం భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేయబడుతున్నట్లు ములుగు ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్ తెలిపారు. వరంగల్ నుండి వచ్చే వారు ములుగు పస్రా నార్లాపూర్ మీదుగా మాత్రమే మేడారం చేరుకోవాలి, తాడ్వాయి మీదుగా ప్రవేశం లేదని ములుగు ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్ పేర్కొన్నారు

**తిరుగు ప్రయాణంపై కూడా వాటిపై  ఇల ఆంక్షలు తప్పనిసరి**

తిరుగు ప్రయాణం బయ్యక్కపేట, భూపాలపల్లి, పరకాల, గుడెప్పాడ్ మీదుగా వరంగల్ చేరుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసుల అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం భక్తులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఒకే ప్రవేశ మార్గం అనగా పస్రా నుండి ప్రాజెక్ట్ నగర్, నర్లాపూర్ మీదుగా మాత్రమే మేడారం చేరుకోవాలని సూచించారు.

# మేడారం పర్యటన ముగించుకుని విదేశాలకు సీఎం

## - ఆది,సోమవారాల్లో ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పర్యటన

## - సోమవారం ఉదయం సీఎం రేవంత్ విదేశాలకుపయనం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆది,సోమవారా ల్లోఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల్లోపర్యటించనున్నారు ఈ పర్యటన ముగించుకుని సోమవారం ఉదయం ఆయన విదేశాలకు పయనం కానున్నారు.ఆదివారం ఉదయం 10.45 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ఖమ్మం లోని ఎదులాపురంకు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12.00 గంటలకు ఎదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారుఅనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించనున్నారు మధ్యాహ్నం 2.00 గంటలకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి చేరుకుంటారు. అక్కడ భోజనం చేసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత 3.00 గంటలకు సీపీఐ పార్టీ మీటింగ్‌కు సీఎం రేవంత్ హాజరు కానున్నారు.సాయంత్రం 4.00 గంటలకు హెలికాప్టర్‌లో మేడారానికి సీఎం రేవంత్ బయలుదేరి వెళ్లనున్నారు. 4.30 గంటలకు మేడారం చేరుకుంటారు. స్థానిక పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించనున్నారు అనంతరం స్థానిక హరిత హోటల్‌లో జరగనున్న తెలంగాణ కేబినెట్ సమావేశానికి హాజరవుతారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత మేడారంలోని జంపన్న వాగు, పోలీస్ కమాండ్ సెంటర్, వై.జంక్షన్, స్తూపం తదితర అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించనున్నారు. ఆ తర్వాత స్థానికంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తారు.ఈ రోజు రాత్రి మేడారంలోనే సీఎం రేవంత్ రెడ్డి బస చేయనున్నారు. రేపు అంటే సోమవారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య మేడారంలోని అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. ఆ తర్వాత 7.40 గంటలకు తిరిగి సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు పయనం కానున్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుంటారు. సోమవారం ఉదయం 9.45 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడి నుంచి దావోస్ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి వెంట పలువురుమంత్రులు,ఉన్నతాధికారుల బృందం వెళ్లనుంది.

# కాలే యాదయ్య ఆరోపణలకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీం భరత్ ఘాటైన కౌంటర్

- మామూళ్ల ఆరోపణలపై మీడియా సాక్షిగా భీం భరత్ బహిరంగ సవాల్
- మామూళ్లు ఎక్కడ-ఎప్పుడు ఇచ్చావో చెప్పాలిడ లేదంటే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి.
- లేదంటే ఇటీవల షాబాద్ లో ఎదురైన ఘటనలే ప్రతి చోట చూస్తావ్ - కాంగ్రెస్ పెద్దలు నాకు ఇచ్చిన హామీని గౌరవిస్తూ ఇప్పటివరకు కాలే యాదయ్య చేవెళ్లలో చేసిన అక్రమాలపై నోరు మూసుకున్నాను. కానీ ఇలాగే వ్యవహరిస్తే చేవెళ్లలో నువ్వు ఎట్లా తిరుగుతావో చూస్తా
- మొయినాబాద్ మీడియా సమావేశంలో మాట్లాడిన భీం భరత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

అటు ఇటు కానీ కాలే యాదయ్య నాకు గత పదేళ్లుగా తన వద్ద మామూళ్లు తీసుకున్నాడని ఆరోపించగా, దీనిపై స్పందిస్తూ భీం భరత్ ఈరోజు మొయినాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.భీం భరత్ మాట్లాడుతూ, తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు."నిజంగా నీకు దమ్ము, ధైర్యం ఉంటే నేను మామూళ్లు తీసుకున్నానని చెబుతున్న ఆధారాలను బహిరంగంగా బయట పెట్టాలి. ఎక్కడ, ఎప్పుడు, ఎంత ఇచ్చావో చెప్పాలి. లేదంటే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు .అలాగే," ఖబర్దార్ కాలే యాదయ్యడ నువ్వు ఎక్కడ రమ్మంటావో చెప్పు. నిరూపణకు నేను సిద్ధం. లేకపోతే ఇటీవల షాబాద్‌లో నీకు ఎదురైన సంఘటనలే ప్రతిచోట ఎదురవుతాయి" అంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు.ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అధిష్టానం చర్యలు తీసుకుంటే అంగీకరిస్తానని భీం భరత్ తెలిపారు. అయితే చర్యలు లేకపోతే చేవెళ్లలో కాలే యాదయ్య ఎలా తిరుగుతాడో చూస్తానని స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు మౌనం పాటించానని, కానీ ఇకపై పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న వేధింపులను సహించబోనని భీం భరత్ చెప్పారు. ప్రతిరోజూ నియోజకవర్గం నుంచి వంద మందికి పైగా ప్రజలు తన వద్దకు వచ్చి సమస్యలు చెబుతుంటారని, అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు.గతంలో తనకు సంబంధం లేని సంఘటనను ఆసరాగా చేసుకుని కాలే



యాదయ్య తనపై పీడీ యాక్ట్ సహా అనేక కేసులు పెట్టించి తనను చంపేందుకు కుట్రలు చేశాడని భీం భరత్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రజల దయ, ఆశీర్వాదాలతోనే తాను ప్రాణాలతో బయట పడ్డానని అన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీచట్టాన్ని రక్షించుకుందాం జాతలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ములకలపల్లి రాములు పిలుపు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 18

మునగాల:మునగాల  2005లో యూపీఏయన్ ప్రభుత్వంలో  వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాన్ని స్థానంలో జిరాంజీ పథకం  తీసుకురాటం ఇది పేదల వ్యతిరేకమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములక లపల్లి రాములు అన్నారు ఆదివారం సాయంత్రం మునగాల మండల జాతాకు ఘన స్వాగతం పలికారు,అనంతరం ములకలపల్లి రాములు మాట్లాడుతూ, మాత్మగాంధీ జాతీయఉపాధిచట్టరక్షణ కోసం ప్రజలందరూ ఉద్యమించాలని వారుపిలు పునిచ్చారు,మోడీ  అనుసరిస్తున్న రైతాంగ కార్మిక విధానాలను ప్రతికటిస్తూ ప్రజలందరూ ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలు అప్పచెప్పేందుకు  మోడీ తాతలడుతున్నారని ఆయన విమర్శిం చారు, మోడీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సూర్యాపేట జిల్లాకేంద్రంలోజరిగే నిర సన కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈయొక్క జాతరలో సి.ఐ.టి. యు.జిల్లాప్రధాన కార్య దర్శి నమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసా యకార్మిక సంఘం జిల్లాప్రధానకార్యదర్శి మట్టపల్లి సైదులు, రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సి.ఐ.టి. యు.మండల కన్వీనర్ బచ్చల కూరి



స్వరాజ్యం, రైతుసంఘం జిల్లాఉపా ధ్యక్షులు దేవర వెంకటరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు  జానయ్య, వ్యవసాయంసంఘం జిల్లా కమిటీసభ్యులు అరె రామకృష్ణారెడ్డి, వ్యవసాయకార్మిక సంఘం మండలకమిటీ సభ్యులు సరికొండ నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వినోద్,వ్యవసాయ వ్యవసాయకార్మికసంఘం నాయకులు కిన్నెర వెంకన్న, గడ్డ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ లో సత్తా చాటిన కుత్బుల్లాపూర్ యువకుడు

- బిఆర్ఎస్  ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బాడీ బిల్డింగ్ విజేత అబ్బాస్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ కు చెందిన మహమ్మద్ అబ్బాస్ తండ్రి మహమ్మద్ యూసుఫ్ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఈ సంవత్సరం 6వ తేదీన నాగ్ పూర్ లో నిర్వహించిన నేషనల్ జూనియర్ బాడీ బిల్డింగ్ పోటీలలో పాల్గొని 4వ స్థానంలో నిలిచిన కుత్బుల్లాపూర్ వాసి, యువకుడు అబ్బాస్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువకులు కాలాన్ని వృధా చేసుకోకుండా వారి వారి అభిరుచికి తగ్గట్టు దేహ దారుఢ్యం, యోగ వంటి వాటి పట్ల  శ్రద్ధను కలిగి ఉండి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పుట్టిన ఊరికి మంచి పేరుతేవాలన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ వలీ, ప్రభాకర్, రవి, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# మహా రాష్ట్ర కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి విజయం పట్ల హర్షం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహారాష్ట్రలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి తన సత్తా చాటింది దానికి గాను భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహి బూబ్ పేట్ లోని ప్రజయ్ షెల్టర్ కాలనీ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు  కే రాఘవేంద్రరావు, మనోహర్, కుమారస్వామి, గుండె గణేష్ ముదిరాజ్ ,పట్టాభిరామ్, కిరణ్ రెడ్డి ,రవి గౌడ్, శివారెడ్డి, పి నాగులు, జి మల్లేష్, వెంకట్ రెడ్డి, రెడ్డమ్మ, వినోద్ యాదవ్, రామకృష్ణారెడ్డి , వెంకట్, దత్తు యాదవ్ ప్రధాన కార్యదర్శులు జాజీరావు శీను, కోడెల ప్రసాద్ ,బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల మన్యం, ప్రజయ్ షెల్టర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్  డి శంకరాచారి , ఉపాధ్యక్షురాలు జయమ్మ, ట్రెజరర్  విజయ్ కుమార్ సెక్రెటరీ సుబ్బరాయుడు, టి డేవిడ్, ప్రసన్న, రాము, శ్రీధర్, సోను, భవాని శంకర్, దుర్గేష్ అభిషేక్, శ్రీను, నవీన్ యాదవ్, మరియు మహిళా కార్యకర్తలు వాటి కార్యకర్తలు మొదలగున వారు పాల్గొనడం జరిగింది.



# చందానగర్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

యుగ పురుషుడుస్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని సుబ్బారావు, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దగల శంకర్ నగర్ పార్కు నందు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.  కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, తిరుమల రావు , హరిబాబు, రాఘవరావు , భాస్కర రావు , బసవరాజు  లక్ష్మణరావు గారు శ్రీనివాస రావు గారు ఇంకా అనేకమంది ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకి పేరుపేరునా ధన్యవాదాలు  తెలియజేస్తున్నాము అని తెలుగుదేశం పార్టీ చందానగర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.




# చిన్ననాటి స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించిన సూర్యాపేట ఎస్పి: నరసింహ గౌడ్

నీలిగిరి వార్త చండూరు మండలం జనవరి 18

నల్గొండ జిల్లా చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన చేపూరి పెద్ద వెంకటయ్య రెండు రోజుల క్రితం మృతి చెందారు. కొండాపురం వాస్తవ్యులైన సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నర్సింహ గౌడ్. మృతుడు పెద్దవెంకటయ్య  తన చిన్ననాటి స్నేహితుడు కావడంతో ఆదివారం కొండాపురం గ్రామానికి వచ్చి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తండ్రి చేపూరి లింగయ్య, తల్లి పాపమ్మ, వెంకటయ్య సోదరులైన మాజీ ఎంపిటిసి చేపూరి యాదయ్య,ఇరిగేషన్ డిఈ చేపూరి చక్రపాణి, సూర్యాపేట ఎమ్మార్వో చేపూరి  కృష్ణయ్యలను,భార్య చంద్రమ్మ,కుమారుడు జగదీష్, కూతురు నాగమ్మ, అల్లుణ్ణి పరామర్శించారు.

## కట్ట మైసమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం

- ఆలయ గౌరవ అధ్యక్షులు ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్.

**తాండూరు, జనవరి18 నీలగిరి వార్త:**

శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో భక్తులకు భక్తుల కు అలయ గౌరవ అధ్యక్షులు తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ ప్రారంభించారు. అదివారం పూర్ణ అమావాస్య సందర్భంగా పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం ఒకసారి వచ్చే పూర్ణ అమావాస్య పురస్కరించుకొని విట్టల్ నాయక్ శ్రీ కట్ట మైసమ్మను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి భక్తుడు అయ్యప్ప ట్రేడర్స్ శివకుమార్ భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ మహా మహిమగల దేవతాన్ని భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే దైవమని అన్నారు. ప్రతి సంవత్సరానికి ఒకసారి వచ్చే పూర్ణ అమావాస్య అత్యంత పవిత్రమైనదని ఈ పూర్ణ అమావాస్య రోజు మూడు నదులు కలిసిన కొకట్ త్రివేణి సంగమం లో పుణ్యస్నానాలు ఆచరించి దైవదర్శనాలు చేసుకుంటారని అన్నారు. ఈ పూర్ణ అమావాస్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని శ్రీ కట్ట మైసమ్మ ఆశీస్సులు తాండూరు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లంపల్లి ప్రకాష్, కుమ్మరి నర్సింలు, వేణుగోపాల్, నరేష్, నవీన్ కంఠం, సుధాకర్, అంజిలయ్య, పాపయ్య, ఆలయ అర్చకులు ఎస్బిఐ రిటైర్డ్ ఉద్యోగి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, డాక్టర్ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ ఖమన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సినిమా రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ గారని అన్నారు.ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొంటూ, ఆయన చూపిన బాటలో నడవడమే నిజమైన నివాళి అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడపొద్దు

- కొత్తూరు సీఐ నర్సయ్య

- కొత్తూరులో రోడ్డు భద్రత వార్షికోత్సవాలు

**జనవరి 18 (నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్)**

వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్లో,మెయిన్ రోడ్డుపై సిబ్బందితో వాహనదారులకు పలు అంశాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ నర్సయ్య మాట్లాడుతూ..డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు.డ్రైవింగ్ చేసేవారికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు వాహనం పత్రాలు ఉండాలని సూచించారు.అతివేగంగా వాహనం నడపవద్దని రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఇక మీదట వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించమని హెల్మెట్ ధరిస్తామని అత్యధికంగా నడపమని ప్రతిజ్ఞ చేశారు. ఒకవేళ మద్యం తాగి వాహనం నడిపినట్లయితే ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉంటుందని కాబట్టి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు జాగ్రత్తగా నడపాలని కొత్తూరు సీఐ నర్సయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్



**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమన్వయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథులుగా హాజరై రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై ఎన్నికల్లో పాటించవలసిన వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే గారు, ఎమ్మెల్సీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికై పనిచేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని, అబద్ధపు హామీలతో గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన తీరును ప్రజలు గుర్తించారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆంఎస్ ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ



ఎన్నికల్లో టికెట్ ఎవరికి వచ్చినా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. ఎన్నికల్లో కేవలం బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ గారిని మాత్రమే దృష్టిలో ఉంచుకొని ప్రచారం నిర్వహించాలని, ఎందుకంటే మన పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపుకై కష్టపడి పనిచేసినపుడే అభ్యర్థి గెలుపు సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పాక్స్ డైరెక్టర్లు, పార్టీ మున్సిపాలిటి డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## చూపు లేని జీవితాలలో అక్షరాల వెలుగు నింపిన మహానుభావుడు లూయిూ బ్రేల్

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

130 - సుభాష్ నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీ లూయిూ బ్రేల్ భవనంలో ఏర్పాటు చేసిన లూయిూ బ్రేల్ 217వ జయంతి వేడుకల్లో ఈరోజు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో కలిసి నూతన సంవత్సర లూయిూ బ్రేల్ క్యాలెండర్ ను ఆవిష్కరించి, కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....చూపు లేని జీవితాలకు అక్షరాల వెలుగు నింపిన మహానుభావుడు లూయి బ్రేల్ అని అన్నారు. దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా వారికి ప్రత్యేక భవనం ఏర్పాటు చేసి వారి సంక్షేమం చేపట్టవలసిన ప్రతీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి, సంక్షేమానికి తోడ్పాటునందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా కూడా దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రతీ సంక్షేమ పథకాన్ని, రాయితీలను, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీలో వారికి అండగా ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ద బ్లైండ్ తెలంగాణ స్టేట్ బ్రాంచ్



ప్రెసిడెంట్ విసి.వీర రాఘవన్, వెల్ఫేర్ అసోసియేషన్ డిసేబుల్డ్ ప్రెసిడెంట్ జి.అంజయ్య, సారా ప్రవీణ్ కుమార్ గౌడ్, లూయిస్ బ్రెయిలీ సూరారం అసోసియేషన్ సభ్యులు సత్యం, ఎస్.రాజ్ కుమార్, నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కార్మికుల సంఘం సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనియన్ గౌరవాధ్యక్షులు. కీలుకానీ లక్ష్మణ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

సెంట్రింగ్ కార్మికుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర 2026 క్యాలెండర్ను ఉదయం 10 గంటలకు షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో కీలుకానీ లక్ష్మణ్ ఈ దేవదానం పాల్గొని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ. సెంట్రింగ్ కార్మికులకు ఎలాంటి చట్టాలు లేకపోవడం వలన శ్రమ దోపిడీకి గురవుతున్నారని. పని ప్రదేశాలలో భద్రతా లోపాల వలన కార్మికులకు రక్షణ లేకుండా పోయి చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని కొంతమంది పూర్తి వికలాంగులుగా మారుతున్నారని వాళ్ళ కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బతుకీడిస్తున్నారని. అన్నారు ప్రభుత్వంలో ఉన్న వారి వాగ్దానాలు నీటి మూటలుగా మారుతున్నాయని పేదవాళ్లను కడుపేదలుగా మార్చే విధంగా ప్రభుత్వ విధానాలు అమలవుతున్నాయని అసంఘటిత



రంగంలో పనిచేసే కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించాలని. వారి కుటుంబాలకు విద్య. వైద్యం. ఉండడానికి ఇల్లు ఉచితంగా అందించాలని 60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు కనీసం పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మధు. కోశాధికారి చంద్రకాంత్. ఉపాధ్యక్షులు. మారుతి కమిటీ సభ్యులు యాదగిరి. శివ. నర్సింగ్. సిఐటియు నాయకులు తిమ్మప్ప. ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్ర సంపుటిత గణపతి పాశుపతం అభిషేకం

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మౌని / ఛోళ్ళంగి అమావాస్య పురస్కరించుకొని “రుద్ర సంపుటిత సర్వ దోష, సర్వరోగ నివారణ గణపతి పాశుపతం అభిషేకం” కార్యక్రమం ఆదివారం సూరారం కాలనీలోని వాసవి ఆర్యవైశ్య సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు.సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల సుబ్రహ్మణ్య స్వామి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచామృతాలు, దూర్వాజలంతో గణపతికి అభిషేకం నిర్వహించి, వేద పండితుల నమక చమక సహిత పాశుపత మంత్రోచ్చారణల మధ్య గణపతి పాశుపతం పూజలను శాస్త్రోక్తంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సర్వ దోష, సర్వరోగ నివారణతో పాటు సమాజ శ్రేయస్సు కోసం లోకా సమస్తా సుఖినోభవంతు అనే భావంతో వేద విద్యార్థులు గణేశ్, విశ్వశ్రీ నాగేంద్ర, సమిఖ్, వేదాంత్ లు రుద్రం, వేదపఠనం చేయగా ఈ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ చేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. అనంతరం స్వయం ఉపాధికోసం ఒక మహిళకు పొయ్యి, పెనంను సంఘం తరపున విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహా దారులు సర్వేపల్లి రమేష్ కమార్, హనుమంతరాయ శర్మ,ఉపాధ్యక్షులు చక్రధారి శ్రీరామశర్మ,



గడ్డం రాంబాబు సంయుక్త కార్యదర్శులు హరి రాఘవేంద్ర, సింహచలం శ్రీధరచార్యులు, ప్రచార కార్యదర్శులు జగదీష్, శివభాస్కర్, కార్యవర్గ సభ్యులు దుర్గా నాగమోహన్, కనుపర్తి సాయిరాం, రమేష్ కులకర్ణి, చింతపట్ల వెంకటరమణాచార్యులు, మహిళా కార్యవర్గం సభ్యులు హైమ, జ్యోతి, లక్ష్మి కుమారి, బండి సాయి సుందరి, సునీత, సభ్యులు పృత్యుంజయ శర్మ, గడ్డం గోవర్ధన్, ఉమాకాంత్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు రక్తదానశిభిరం ,అన్నదాన కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఆదివారం రోజు డా. పద్మశ్రీ నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలోని సోనీ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం , అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి ఒరిస్సా రాష్ట్ర ఇంచార్జి జెట్టి కుసుమ కుమార్, పీసిసి ప్రధాన కార్యదర్శి , శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి శ్రీ జగదీశ్వర్ గౌడ్, యంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, కమ్మ సంఘాల సమాఖ్య గౌరవ సలహాదారులు కలగర శ్రీనివాసరావు, అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, వినోద్ రావు, మాజీ కార్పొరేటర్ యం భానుప్రసాద్, వురిటి వెంకట్ రావు, నల్ల సంజీవరెడ్డి, నడిమిటి కృష్ణ, శిరీష సత్తూర్ తదితరులు పాల్గొని యన్ టి ఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యన్ టి ఆర్ అభిమానులు పాల్గొని ఉత్సాహంగా 101 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 1500 మంది అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ



నందమూరి తారక రామారావు సినీరంగంలో సమాజ నిర్మాణానికి దోహదపడే సినిమాల ద్వారా, రాజకీయాల్లో సంచలనాత్మక మార్పులు, బి సిల కి రాజ్యాధికారం లో భాగస్వాములను చేసిన తీరు బృహత్కరమైన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమాన సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్, మధు, రాజేంద్ర ప్రసాద్, ఆనంద రావు, సురేష్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# దేవరకొండలో టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి

- భారతదేశం గర్వించదగిన వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్
- ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన
- దేవరకొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలుగు రాష్ట్రాలు మరిచిపోలేని మహా నాయకుడు కీర్తిశేషులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి నియోజ కవర్గ ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య అన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు పట్టణ నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ ఆ మహ నీయునికి ఘనంగా నివాళులర్పించారు. ఆనాడు తెలుగు రాష్ట్రాల ప్రజలు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు కూడు గూడు గుడ్డ అనే నినాదంతో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీ పెట్టి 9 నెలల లోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయినా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వం పట్ల ప్రజలకు జవాబు దారితనంగా చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. కోట్లాది ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు



ఎన్టీఆర్ పేరు ఎవరు మర్చిపోరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీను , గడ్డం శ్రీధర్ , కోతి అమరేందర్ రెడ్డి, గార్లపాటి కృష్ణయ్య, దొడ్డి శ్రీను, బ్రహ్మచారి, కండె సత్యం, సీత సీతారాములు యాదవ్, ఏలేటి నరసింహ, పి.జీడయ్య, జర్పుల జగన్ నాయక్, నీల సుమన్, చింతల వాసు, ఎన్ ఎన్ చారి ,లాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాస్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు" ఘననివాళులు అర్పించిన"సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

- ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నాయకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజకీయ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన గొప్ప రాజకీయవేత స్వర్గీయనందమూరి తారక రామారావు- గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 18**

మునగాల:మండలపరిధిలోని నర్సింహా పురం గ్రామంలో,స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు,30వర్ధంతి సందర్భంగా గ్రామంలోఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గజ మాల వేసి ఘనంగానివాళులు. అర్పిం చారు,ఈకార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారా యణ. పాల్గొని. పూలమాలలువేసినివాళు లు అర్పించారు.ఈసందర్భంగా సత్యనారా యణ మాట్లాడుతూ, తరాలు మారినా తరగని అభిమానం చూరగొన్న. మహనీ యుడని.తెలుగుజాతికి. తెలుగు సంస్కృ తికి.తెలుగు భాషకు.ఎనలేని సేవలు అం దించి. తెలుగు వారి ఖ్యాతి ని. దశ దిశలా వ్యాపింప జేసిన. మహానుభావు లని.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని. నమ్మిన సిద్ధాంతం కోసం. పేద లకు.కూడు గూడు గుడ్డ ను అందించిన.జననేత అని.నాడు యువత కు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వర్గాలకు, రాజకీయ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన.గొప్పరాజకీయవేత్త అని.ప్రతి ఒక్కరు.ఎన్టీఆర్ ఆశయసాధనకోసం కృషి చేయాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, తెలుగుదేశం పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడు కేశబోయిన నాగరాజు,నూతన కార్యవర్గ సభ్యులు. వీరబోయిన వీరాస్వామి, మారే పల్లి శ్రీను, కిన్నెర మనోజ్, ఎన్టీఆర్ అభిమానులు కారంగుల సైదులు, అల్లి చిన్న రామయ్య, వీరబోయిన వినోద్,అల్లి చిన్న వెంకయ్య,వీరబోయిన నారయ్య .అయినాల వాసు,పుల్లూరి ఆదినారాయణ, చిన్న.యాదగిరి,నాగరాజు,హరీష్, మనోజ్, సతీష్, వెంకన్న, గిరి రామయ్య ,గుర వయ్య, తదితరులు పాల్గొన్నారు.





# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రహమంతపూర్ గ్రామం ఉచిత మెగా వైద్య శిబిరంలో గుర్తించి

- 25 మందికి ఉచిత నేత్ర శాస్త్ర చికిత్సలు
- లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన తూము నరసింహారెడ్డి

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

డిండి మండలంలోని రహమంతపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 25 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయడానికి గుర్తించినట్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో రహమంతాపూర్ గ్రామం నుండి 25 మందిని పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ కు కంటి ఆపేరెన్షన్స్ కొరకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణ్ రెడ్డి, ఆప్తమాలిస్టు హరి, తూము నర్సింహా రెడ్డి, ఎండి అలాఉద్దీన్, ఎల్ఐసి ఏజెంట్ ఎల్లయ్య, మల్టీపర్పస్ వర్కర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# టిడిపి దేవరకొండ పట్టణ అధ్యక్షుడిగా గడ్డం శ్రీధర్ నియామకం

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలుగుదేశం పార్టీ దేవరకొండ పట్టణ నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గడ్డం శ్రీధర్ ని యామకం చేసినట్లు నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య తెలిపారు. ఆదివారం తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని వర్ధంతి వేడుకలు నిర్వహించి గడ్డం శ్రీకాంత్ ను పట్టణ అధ్యక్షులుగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తను నియమించిన నియోజకవర్గ ఇన్చార్జి మండల పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య, గార్లపాటి శ్రీను, గార్లపాటి కృష్ణయ్య ,కండే సత్యం, దొడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగురవేయాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి సూర్యాపేట మున్సిపాలిటీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ గారితో కలసి నాయకులకు దిశానిర్దేశం చేశారు .ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు అభ్యర్ధుల ఎంపిక కోసం కమిటీని వేశామని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలలో పోటి చేసే అభ్యర్దులు తమ పేర్లను కమిటికి ఇవ్వాలని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ లో 48 వార్డులలో వార్డు కమిటిలు వేయాలని, పార్టి కార్యాలయాలు ప్రారంభం చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేస్తున్న అభివృద్దిని ఇంటింటికి ప్రచారం చేయాలని అన్నారు.సూర్యాపేట మున్సిపా లిటీ ఎన్నికలకు జిల్లా స్థాయి నాయకులను వార్డులలో ఇంచార్జ లుగా నియమిస్తున్నా మని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పధకాలు అమలు చేస్తుందని, రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, గ్రామా లలో రోడ్లు చేస్తుందని, పట్టణంలో అమృత్ పధకం ద్వారా పార్కు లను అభివృద్ధి చేస్తున్నారని, అండర్ గ్రౌండ్ నిర్మాణానికి






కేంద్రమే నిధులు ఇస్తుందని, జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని అన్నారు. సూర్యాపేట కు రైల్వే లైన్ పై కేంద్రం సర్వే చేసిందని, త్వరలోనే రైల్వే లైన్ పనులు జరుగుతాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ కోసం కేంద్రం నిధులు సమకూరుస్తుందని చెప్పారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి పై వార్డులలో ప్రచారం చేయాలని, సోషల్ మీడియా లో ప్రచారం చేసుకోవాలని అన్నారు. ప్రజలు బిజెపిని గెలిపించడానికి సిద్దంగా వున్నారని, బిజెపి నాయకులు కలిసిమెలిసి పనిచేసి మున్సిపాలిటీ ని కైవసం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని, బిఆర్ఎస్ పార్టి మూడు ముక్కలు కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనా రాయణ, కర్నాటి కిషన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, రంగరాజు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ సర్క్యూట్ తో నగదు బీరువా బట్టలు విలువైన వస్తువులు పత్రాలు దగ్ధం

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని గాంధీ నగర్ లో నివసిస్తున్న పున్న అలివేలు ఇంటిలో విద్యుత్ షాక్ వల్ల బీరువా బట్టలు నగదు వస్తువులు విలువైన పత్రాలు బూడిద అయ్యాయి. గత మూడు నెలలుగా అలివేలు హైదరాబాదులోని తన బంధువుల దగ్గర ఉంటుందని శనివారం ఉదయం ఇంట్లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు రావడంతో చుట్టుపక్కల వాళ్ళు విద్యుత్తు అధికారులకు ఫైర్ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ పోల్ నుండి సరఫరాను నిలిపివేయగా మంటలను ఫైర్ అధికారులు ఆరిపారు. వృద్ధులాలైన అలివేలు ఒంటరిగా ఇంటిలో జీవిస్తుందని ఉన్న కొద్దిపాటి సామాను సైతం అగ్నికి అవుతయిందని బోరున విలపిస్తూ తనను ఆదుకోవాలని అధికారులను ప్రజాపదితులను వేడుకుంది.

# వాసవి క్లబ్ లు సామాజిక సేవలో ముందు వరసలో వుంటాయి

- వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వాసవి క్లబ్ లు సామాజిక సేవా కార్యక్ర మాలలో ముందు వరసలో వుంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 104 ఎ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104 ఎ రీజియన్ 6 లో వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో శివసాయి మార్కె టింగ్ సోలార్ ఎనర్జీ వారి సహకారంతో ఆర్ ఇసి బుద్ధ శ్రీనివాస్ గుప్తా కుమా రుడు బుద్ధ మహాదేవ గుప్తా పుట్టినరోజు మరియు మౌని అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం నాడు సూర్యాపేట కొత్త బస్టాండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ వి 104ఎ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో వాసవి క్లబ్ ల ద్వారా మహిళకు కుట్టు మిషన్ ల పంపిణీ, స్కూల్ విద్యార్ధులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు





చెప్పారు. క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్ , క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంక టరమణ, ఐఇ సి ఆఫీసర్లు సింగరికొండ రవీందర్ గుండా శ్రీదేవి, ఐపిసిలు డిస్టిక్ ఇన్చార్జి (గో సేవ) కలకోట లక్ష్మయ్య , రీజియన్ ఆర్ సి జూలకంటి నాగరాజు, రీజియన్ సెక్రెటరీ కలకోట అనిత, వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధ శ్రవణ్ కుమార్ గుప్త, సెక్రటరీ చల్లా నాగరాజు మరియు వాసవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తాడువాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ,బుచ్చిపాపయ్య"ను

- పాలకవర్గ సభ్యులు జీల్లేపల్లి సుమన్, ఉష,లను సన్మానించి"
- అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసిన
- తాడువాయి అంబేద్కర్ యూత్ సభ్యులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 18**

మునగాల:మండల పరిధిలోని తాడువాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో,స్థానిక సర్పంచ్ కోలిశెట్టిరాంబాయమ్మ బుచ్చిపాపయ్య,మరియు పాలకవర్గసభ్యులు జిల్లేపల్లి సుమన్,జిల్లేపల్లి ఉషా,లకు నూతనంగా ఎన్నికైనందున, జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ జిల్లేపల్లి శోభన్ బాబు ,కోట నాగరాజు,మాతంగి సైదులు, అంబేద్కర్ చిత్రపటాని బహుకరించారు.అనంతరం శాలువా కప్పి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి మాతంగి బసవయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు,కొండమీది సురేష్, మాతంగి ఆంజనేయులు,జిల్లేపల్లి వెంకటేష్,సోమపంగు గోపి,జిల్లేపల్లి గురు స్వామి,జిల్లేపల్లి గోపి,మొలుగూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# పేద ఆర్యవైశ్య కుటుంబానికి అండగా స్వర్ణభారతి ట్రస్ట్

- పేద ఆర్యవైశ్య కుటుంబానికి 30,000/ఆర్థిక సహాయం అందజేత

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 18**




మునగాల:ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే పరమావధిగా స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ తన ఉదారతను చాటుకుంది. ఇటీవల మృతి చెందిన టీ అమ్ముకునే నిరుపేద కుటుంబానికి చెందిన రావికింది సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ట్రస్ట్ సభ్యులు ముందుకొచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక వాసవి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితుడి కుటుంబానికి 30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖుల సహకారంతో ఈ మొత్తాన్ని సేకరించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్,ఉపాధ్యక్షులు యాదా శ్రీనివాసరావు,యధా సుధాకర్, ట్రస్ట్ సభ్యులు వెంపటి వెంకటరమణ,కొత్తూరి శ్రీనివాసరావు,వంగవేటి రంగారావు ,చిట్టిపోలు నారాయణ,దేవరశెట్టి శంకర్,బండారు శ్రీనివాసరావు,పైడిమర్రి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దు - ఎస్సై బి ప్రవీణ్ కుమార్

- వాట్సాప్,టెలిగ్రామ్, గ్రూపులలో ప్రచారం అయ్యే అనుమానాస్పద లింకుల పట్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి- ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**
**జనవరి 18**



మునగాల:అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న సైబర్ మోసాల పట్ల మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల ప్రజలను హెచ్చరించారు. ముఖ్యంగా వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో ప్రచారమయ్యే అనుమానాస్పద లింకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆదివారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.గత కొద్ది రోజులుగా "లినాకు రూ. 5 వేలు వచ్చాయి, నేను మొదట నకిలీ అనుకున్నాను కానీ ఇటువంటి వాట్సాప్ లింకులను విచ్చేసి ఖాతాలను ఖాళీ చేసుకోవద్దని ఘాటుగా హెచ్చరించారు. సైబర్ ప్రజలు మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షుడిగా జక్కుల శ్రీనివాస్ యాదవ్

**దేవరకొండ నీలగిరి వార్త**

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈరోజు మాజీ సైనికుల కమిటీ ఏర్పాటు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహాసభ నాయకులు మాట్లాడుతూ, దేశ రక్షణకు తమ సేవలందించిన మాజీ సైనికుల అనుభవం, క్రమశిక్షణను సమాజ సేవకు వినియోగించాలనే లక్ష్యంతో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో యాదవ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలు, సంక్షేమ చర్యలను ఈ కమిటీ ద్వారా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్, అంతర్రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, చైర్మన్ బాబు రామ్ యాదవ్, యూత్ అధ్యక్షులు గోర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, వినోద్ యాదవ్ , పలువురు మహాసభ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



# హజ్రత్ సయ్యద్ సులేమాన్ షాక్ ఖాద్రి (చిన్న దర్గా) గంధం ఉర్సు

- దేవరకొండ చిన్న దర్గా లో ఈనెల 22న గంధం 23న ఉరుసు

**దేవరకొండ నీలగిరి వార్త**

ఉరిస్తే షరీఫ్ హజ్రత్ సయ్యద్ సులేమాన్ షాఖద్రి రహమతుల్లా అలై చిన్న దర్గా గంధం ఈనెల 22న సాయంత్రం ఐదు గంటలకు దేవరకొండ మునిసిపల్ కార్యాలయం నుండి వంటపై గంధం తీయబడునని దర్గ ముతావలీలు పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు. 23న దీపారాధన గంధం ఉర్సు ఉత్సాహం నిర్వహించినట్లు వారు తెలిపారు. గంధం ఉర్సు లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



# తెలుగు జాతి హృదయాల్లో చిరస్మనీయుడు ఎన్టీఆర్

- వర్ధంతి వేడుకల్లో టీడీపీ రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్

**మిర్యాలగూడ/ జనవరి 18 / నీలగిరి వార్త**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ముందుకు సాగిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, వేములపల్లి పిఏసీఎస్ చైర్మన్కొ జడ రాములు యాదవ్ కొనియాడారు వేములపల్లి లో ఎన్టీఆర్,తెలుగుదేశం ఆభిమానులు,ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్బంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అభిమానులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్నె తగ్గని కీర్తి, జనం మరవని ఖ్యాతి స్వర్గీయ నందమూరి తారకరామారావుది అన్నారు, తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థని రద్దుచేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలుగు జాతి ఆత్మ గౌరవాని ప్రపంచపు నలు దిశలా చాటి చెప్పిన ఘనత.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుది అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఎండీ జానిమియా, రసూల్, జయరామాచారీ, వేములపల్లి ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య, వార్డు మెంబెర్స్, జడ మహేశ్వరి సైదులు, వలపట్ల మాధవి రమేష్, అంజయ్య గౌడ్,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్30వ వర్ధంతి

- తెలుగు జాతికే గర్వకారణం ఎన్టీఆర్......- కోదాడ తెలుగుదేశం పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఓరుగంటి ప్రభాకర్
- కోదాడ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**
**జనవరి 18**

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని శనివారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో,ఘనంగా నిర్వహించారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడా హాక్ కమిటీ సభ్యులు ఓరుగంటి ప్రభాకర్ పార్టీనాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో రాజ్యాధికారానికి పెద్ద పీట వేసి పేద ప్రజలకు అనేక సంక్షేమ ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషియాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు, సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్లపల్లి సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, మోతే మండల పార్టీ అధ్యక్షులు కోడె వాసు, ఏటుకూరి సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, సైదయ్య గౌడ్, కొదటి గురవయ్య, గంధం రామకృష్ణ, ముంద్ర రవికుమార్, షేక్ హబీబ్, ఏడుకొండలు, బాబా షర్ఫుద్దీన్, సజ్జ రామ్మోహన్, వనపర్తి నాగేశ్వరరావు,కొత్త రాంబాబు, చావ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.





# గౌడ కులస్తులు ఐకమత్యంతో పనిచేయాలి

- గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- నూతన సర్పంచులకు సన్మానం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం గౌడ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెల్లంకొండ రామ్మూర్తి అధ్యక్షతన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన 39మంది గౌడ గ్రామ సర్పంచులను సన్మానించి మాట్లాడారు. పాలకులు బీసీ లకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ లు కల్పించాలని, మద్యం దుకాణాల్లో అన్నింటిని గౌడులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌడుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , కాంపాటి రాధాకృష్ణ, దేశ గాని పాపయ్య ,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ , కోశాధికారి గుణ గంటి వెంకటేశ్వర్లు, మెంచు కనకమల్లు ,పులుసు సాయిబాబా ,అల్లాడి సత్యనారాయణ, కొండ శ్రీనివాస్ , తుమ్మల శ్రీనివాస్ , మొక్క రమేష్ , లింగాల రవి, సురభి శ్రీధర్, తండ అంజయ్య , జలగం పురుషోత్తం, చౌగాని వెంకన్న, శ్రీనివాస్, సాయిబాబా ,మండవ వెంకట నారాయణ, గౌడ జర్నలిస్ట్ లు గునగంటి సురేష్ ,రాగిరి మల్లేష్, ఉయ్యాల నర్సయ్య,తండు వెంకటేష్ ,దోసపాటి అజయ్ ,గుడిపూడి రామకృష్ణ ,కాటం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సేవకులను గెలిపించాలి

- పార్టీల మోసాలను ప్రజలు గుర్తించాలి
- విలేకరుల సమావేశంలో జూలకంటి

**మిర్యాలగూడ/ జనవరి 18/**
**నీలగిరి వార్త**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం పనిచేసే ప్రజా సేవకులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వాటి పరిష్కారం బాధ్యతగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలంటే ఓటర్లను ప్రలోభాలను పెట్టి డబ్బు, మద్యంతో మభ్య పెట్టి ప్రజలను మరిచిపోతారని అలాంటి వారి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు చాలా విలువైందని, అన్ని రకాలుగా పరిశీలించి సరైన అభ్యర్థిగా ఓటు వేస్తే వార్డుల్లో మంచి పాలన నడుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మోసం చేసేందుకు కొన్ని పార్టీలు ఇందిరమ్మ ఇండ్ల పేరిట దరఖాస్తులను పంపిణి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా కేవలం మిర్యాలగూడలో దరఖాస్తులను స్వీకరించి మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయంలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా పంపిణి చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఓటర్లను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల అధికారులు విడుదల చేసిన ఓటరు జాబితా, రిజర్వేషన్ శాస్త్రీయ పద్దతిలో లేదని చెప్పారు. సమగ్రంగా విచారణ జరిపి ఓటరు జాబితాను సవరించి పారదర్శకంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ ఎన్నికల్లో కలిసొచ్చే వామపక్ష, ప్రజాతంత్ర, అభ్యుదయ భావాలు కలిగిన వారికి మద్దతు ఇస్తామన్నారు. బలం ఉన్న అన్ని చోట సీపీఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంచంద్రు, సాంబా నాయక్, సత్యనారాయణరావు, శ్రీను, వాడపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నం విజయ్ భాస్కర్ ను పరామర్శించిన ఎమ్మెల్సి మంకెన కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్,రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్ధ

**నీలగిరి వార్త / మిర్యాలగూడ/**
**జనవరి 18**

అధికార కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎస్సై వేధింపులు తాళలేక పాయిజన్ తీసుకున్న ఉన్నం విజయ్ భాస్కర్ మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తం అడ్మిట్ అయ్యారు.. విషయం తెలుసుకున్న స్థానిక సంస్థల నల్లగొండ జిల్లా ఎమ్మెల్సి మంకెన కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్ధ హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి చేరుకొని విజయ భాస్కర్ ఆరోగ్య యోగక్షేమాలు తెలుస్కోని, ఒకవేళ మెరుగైన చికిత్స అవసరం పడితే హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి మారుద్దామని ఇక్కడి వైద్యులను ఆరోగ్యం పట్ల అడిగి ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు, రోజుకి పోలిసుల అరాచకాలు ఎక్కువవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ గ్రామా స్థాయి లీడర్లు ఫోన్ లో మాట్లాడిన మా పార్టీ వాళ్ళను స్టేషన్ కు పిలిపించి బయభ్రాటతులకు గురి చేస్తున్నారని తెలిపారు..ఇప్పుడు విజయ భాస్కర్ పరిస్థితి కుడా అంతే ఉంది, అయన మీద ఎటువంటి కేసులు లేకున్నా, రోజు స్టేషన్ కూ రమ్మని ఉదయం నుంచి సాయంత్రం దాక స్టేషన్ లో కూర్చో పెట్టి బూతులు తిడుతూ హింసిస్తున్నారని ఆరోపించారు.



తక్షణమే ఇటువంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు..కార్యక్రమములో ఐజజదీ మాజీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, సత్యపాల్, ఎండి. షోయబ్,వింజం శ్రీధర్, బొల్లేపల్లి శ్రీనివాస్, ఎల్కశెట్టి రాము, దైద సత్యం, ఉన్నం ఈశ్వర్, తుమ్మల ఫణి కుమార్ తదితరులు ఉన్నారు..

# ప్రేమించి మోసపోయిన మైనర్ బాలిక బలవన్మరణం

**మద్దిరాల నీలగిరి వార్త జనవరి 19**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన బత్తుల వాసు తండ్రి (లేటు) సైదులు అను అతను గత నాలుగు సంవత్సరాల నుండి ప్రేమిస్తున్నాను అని మాయ మాటలు చెప్పి శారీరకంగా కలిసి ఇప్పుడు పెళ్లి చేసుకోను అని అన్నందుకు బాలిక మనస్థాపానికి గురై తేదీ 12.01.2026 రోజున ఇంట్లో ఉన్నటువంటి గడ్డి మందు తాగగ ప్రభుత్వ గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేదీ 18.01.2026 ఉదయం చనిపోవడం జరిగినది బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోస్టార్టం పూర్తి చేసి మృత దేహశీ ను తల్లిదండ్రులకు అప్పగించనైనదని స్థానిక ఎస్సై వీరన్న తెలిపారు.

# పార్టీ నిర్మాణం పై దృష్టి పెట్టాలీ : జ్వాలా నరసింహరావు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల పదాధికారుల సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు. మండల ప్రభారి జ్వాలా నరసింహ రావు హాజరు అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న మండలం నేలకొండపల్లి అని సంతొషం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మాణం కోసం మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ నాయకత్వాన రానున్న రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో పార్టీ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త తీసుకెళ్లాలని. పిలుపునిచ్చారు అవగాహన లేకుండా కొన్ని రాజకీయ పార్టీలు ఉపాధి హామీ పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని. ప్రతి కార్యకర్త దానిని తిప్పి కొట్టాలని సూచించారు. తెలంగాణలో రానున్న రోజుల్లో డబల్ ఇంజన్ సర్కార్ రానున్నదని అన్నారు. అంతేకాకుండా యువకులు పెద్ద ఎత్తున నేలకొండపల్లి మండలంలో బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. స్థానిక జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబో యిన గోవిందరావు, బాజా రామ కృష్ణ, మండల నాయకులు గేల్లా చక్రపాణి సయ్యద్ మోహినుద్దీన్, జేల్లా సురేష్ ,కంద రబోయిన వెంకటరమణ, కొండ హర్ష వర్ధన్ ,బానోత్ శ్రీనివాసరావు జోగుపర్తి నారాయణరావు, కొదమగుండ్ల స్వామి దాస్, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్, పిట్టల సూరి బాబు, దివాకర్, తదితరులు పాల్గొన్నారు..,



# చరిత్ర లేని వారు దేశభక్తులా

- ప్రజల కోసం మరో వందేళ్లు పోరాటానికి సిద్ధం
- ట్రంప్ తీరును ఎర్ర జెండా అడ్డుకుంటుంది
- అమెరికాను ప్రశ్నించే శక్తిని మోడీ కోల్పోయారు
- సిపిఐ శతాబ్ది ఉత్సవ సభలో డి. రాజా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 18:**

చరిత్ర లేని వారు దేశభక్తులుగా చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అత్యంత కీలక ఘట్టమని ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మం ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభా స్థలి కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజా మాట్లాడుతూ వందేళ్లు త్యాగాలతోనే గడిచిపోయిందని అనేక మంది తమ త్యాగాలతో ఈ నేలను పునితం చేశారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావించిందని అంతకు ముందు 1985లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే ఒక రాజకీయ చరిత్ర ఉందని వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న ఆర్ఎస్ఎస్కు అసలు చరిత్ర లేదన్నారు. దేశ స్వాతంత్ర్యంలోనూ ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమిటని రాజా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కంటే ముందే సిపిఐ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమని రాజా అభివర్ణించారు. స్వాతంత్ర్య అనంతరం అనేక పరిణామాలలో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలక భూమిక పోషించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంతగా వ్యవహరించాలని ప్రయత్నిస్తున్నాడని మరో హిట్లర్ కావాలనుకుంటున్నాడని ట్రంప్ను ఎర్ర జెండాలు ఎదుర్కొంటాయని రాజా స్పష్టం చేశారు. సామ్రాజ్యవాద ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మెక్సికో, కోలంబియా, క్యూబా వంటి దేశాలకు బెదిరింపులు చేయడం అనుచితమన్నారు. రష్యా, ఉక్రేన్ యుద్ధాన్ని సాకుగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తున్న ట్రంప్ను ప్రశ్నించే శక్తి భారత ప్రధాని మోడీకి లేదన్నారు.




భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందని దీనిని నిలిపివేయాలంటూ అమెరికా ఒత్తిడి తీసుకు రావడం శోచనీయమన్నారు. పాలస్తీనా అంశాన్ని ప్రస్థావిస్తూ పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉండే హక్కు ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి మద్దతు ఉన్న ద్విరాష్ట్ర పరిష్కారానికి సిపిఐ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని ఇది దేశ భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమన్నారు. ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనేందుకు అన్ని లౌకిక శక్తులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణాల ద్వారా మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని రాజా ధీమా వ్యక్తం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిభింభిస్తూ జరిగిన భారీ బహిరంగ సభ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్జిత్ కౌర్, గిరిశర్మ, అనిరాజా, ప్రకాష్ బాబు, సందోష్ బాబు, పల్లా వెంకటరెడ్డి, బినయ్ విశ్వం, రామకృష్ణ పాండా, కె. రామకృష్ణ, కుల్దేవ్, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె. నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వర రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తకెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నర్సింహ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కో సాబీర్ పాషా, వనజా, నాగేశ్వరరావు, సత్య నారాయణ, ఎంఎల్సి ఎన్. సత్యం, ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు వందే మాతరం శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కామ్రేడ్స్

- ఎర్రబారిన ఖమ్మం
- ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే
- నభూతో నా భవిష్యత్తులా జనసేవాదళ్ కవాత్
- ఆకట్టుకున్న కళారూపాలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 18:**



సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మంలో కామ్రేడ్స్ కదం తొక్కారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలతో ఖమ్మం పుర వీధులు కిటకిటలాడాయి. ప్రతి ఒక్కరూ అరుణ పతాకాన్ని చేతబూని ఎర్రని వస్త్రాలు ధరించి ఖమ్మంకు తరలి రావడంతో ఖమ్మం ఎర్రబారింది. ఉదయం ఎనిమిది గంటల నుంచే సుదూర ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు ఖమ్మం చేరుకున్నారు. నాగపూర్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల నుంచి కూడా పార్టీ కార్యకర్తలు సభకు హాజరయ్యారు. ఖమ్మం నగరంలోని ప్రధాన రహదారులన్ని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల రాకతో దిగ్బంధించబడ్డాయి. ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే కనిపించాయి. ఖమ్మం నగరంలోకి చేరుకునేందుకు ట్రాఫిక్ జామ్ కావడంతో కిలో మీటర్ల కొద్ది నడిచి కార్యకర్తలు ఎస్ఆర్ అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలికి చేరుకున్నారు. వందలాది వాహనాల్లో పార్టీ కార్యకర్తలు తరలి రావడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద సంఖ్యలో యువత తరలి రావడం విశేషం. జనసేవాదళ్ కార్యకర్తలే కాకుండా బహిరంగ సభకు వచ్చిన వారిలో యువత ఎక్కువగా ఉన్నారు. క్రమశిక్షణగా మూడు కిలో మీటర్ల మేర నడిచి బహిరంగ సభా స్థలికి చేరుకున్న యువత నాయకుల ఉపన్యాసాలకు, ప్రజానాట్యమండలి పాటలకు అలిసి పోకుండా కేరింతలు కొట్టారు. వందేమాతరం శ్రీనివాస్ అలపించిన ఎర్రజెండా ఎర్రజెండా ఎన్నియాల్లో పాటకు యువత ఊగిపోయింది. పూనకం వచ్చినట్లుగా బహిరంగ సభా స్థలి మొత్తం అరుణ పతాకాలను ఊపుతూ ఒక సరికొత్త వాతావరణాన్ని సృష్టించారు. యువత ఊపు చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఒక్కింత ఆశ్చర్య పోయారు. యువత హాజరైన తీరు చూస్తుంటే వందేళ్లు కాదు మరో వందేళ్లయినా సమ సమాజం కోసం కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం కోసం పోరాడతామన్న భావన స్ఫురించింది. వందేళ్ల ఉత్సవాలు చూడాలని వందల కిలో మీటర్ల మేర ప్రయాణించి 70 నుంచి 80ఏళ్లు పైబడిన వృద్ధులు, గతంలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేసినా ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నాయకత్వం సభకు హాజరయ్యారు.

**మూడు ప్రదర్శనలు - వేల మంది జనం**

బహిరంగ సభ సందర్భంగా ఖమ్మంలో మూడు ప్రదర్శనలు నిర్వహించారు. మొదటి ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమైంది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తలు ఖమ్మం పుర వీధుల్లో కదం తొక్కారు. వరుసకు నలుగురు చొప్పున నిలబడిన ప్రదర్శన రెండు కిలో మీటర్ల మేర ఉండడంతో ప్రదర్శనను పెద్ద సంఖ్యలో నగర పౌరులు తిలకించారు. ముఖ్యంగా యువ మహిళల కవాతు ఆకట్టుకుంది. చిన్నారులు కదం తొక్కుతూ లెఫ్ట్ రైట్ అంటూ నడుస్తూ ఉత్తేజాన్ని ఇచ్చారు. పదేళ్ల లోపు బాలలు సైతం ప్రదర్శనలో పాల్గొని భవిష్యత్తు తరం మాదేనంటూ మరో వందేళ్లయినా కమ్యూనిస్టు పార్టీకి డోకా లేదని తమ కవాతుతో నిరూపించారు. జనసేవాదళ్ కార్యకర్తల కవాతుకు సిపిఐ అగ్ర నేతలు పల్లా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, గుజ్జుల ఈశ్వరయ్య, చాడ వెంకటరెడ్డి, నెల్లికంటి సత్యం, బాగం హేమంతరావు తదితరులు నేతృత్వం వహించారు. జనసేవాదళ్ కార్యకర్తల తర్వాత సింగరేణి కార్మికులు, యువ మహిళలు, పర్ష పద్మ నేతృత్వంలో నాగళ్లు చేతబూనిన రైతులు కోయ, లంబాడ, జానపద నృత్య కళాకారులు, వందలాది మంది డప్పు కళాకారులు ప్రదర్శనలో పాల్గొన్నారు. బతుకమ్మలతో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆ తర్వాత న్యాయవాదులు, వైద్యులు, యువజన, విద్యార్థి సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో ప్రదర్శన సాగింది. ఖమ్మం నయాబజర్ కళాశాల నుండి మరో ప్రదర్శన ప్రారంభమైంది. నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమైన ప్రదర్శన మయూరిసెంటర్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సభా స్థలికి చేరుకుంది. ఈ ప్రదర్శనకు రాష్ట్ర సహాయ కార్యదర్శి తకెళ్లపల్లి శ్రీనివాసరావు, బోస్, కె. శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు నేతృత్వం వహించారు. మూడవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైంది. శ్రీశ్రీ విగ్రహం నుంచి రోటరీ నగర్, మమత రోడ్డు, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సభా స్థలికి చేరుకుంది. జాతీయ సమితి సభ్యులు ఎస్కె సాబీర్పాషా, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు నేతృత్వం వహించారు.

# వందేళ్ల సభ కు తరలివెళ్లిన శ్రేణులు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా లో ఆదివారం జరిగిన సీపీఐ వందేళ్ల సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కోలాటం, డప్పు వాయిదాలతో, నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ నాయకులు వేషధారణలో యువత అగ్రభాగం న నిలిచారు. బాణా సంచాలు కాల్చి.... ఎర్ర జెండా చేత పట్టుకుని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సిపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లేబోయిన ఉపేందర్. కాశబోయిన ఆయోధ్య పోలంపల్లి నారాయణ, కృష్ణంరాజు, కుంచం బిక్షం నలిని తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్రెడ్డి ని కలిసిన మండల నాయకులు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ని మద్దులపల్లి మార్కెట్ వద్ద నేలకొండపల్లి మండల నాయకులు కలిశారు. హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజి, సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కోడాలి గోవిందరావు, పాకనాటి కన్నారెడ్డి. ధీరావత్ రాధాకృష్ణమూర్తి, పెద్దపాక సైదులు, కడియాల నరేష్, మరికంటి రమేష్, సర్పంచ్ లు బోయిన వేలు, కుక్కల నరేష్, కట్టెకోల నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులు బండ గ్రామాల్లో నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఎన్టీ రామారావు పేదలకు అన్ని పథకాలు పేదలుకు అందేలా చేశారు అని నందమూరి తారక రామారావు అభిమానులు అన్నారు..అనంతరం పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర రవీందర్ కార్యదర్శి తెలుగూరి వీరబాబు తాటికొండ నాగేశ్వరావు సర్పంచి కట్టి కోలా నాగార్జున గుండు వెంకటేశ్వర్లు వంకాయలపాటి పద్మ నేలకొండపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కినేని నాగేశ్వరావు కార్యదర్శి మీసం శ్రీనివాసరావు ఉప సర్పంచ్ మద్దినేని మహేష్ పావులూరి వెంకటేశ్వరావు కొర్లకుంట కిరణ్ నూతకు ప్రసాద్ చౌడ వెంకటేశ్వరావు తలసరి రాధాకృష్ణ సీతారాం బాబు గ్రామ శాఖ నాయకులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# మేడారం చేరుకున్న సి ఎం రేవంత్ రెడ్డి

- స్వాగతం పలికిన మంత్రుల బృందం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ సందర్భంగా మేడారం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, తదితరులు స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, యశస్విని రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, స్టేట్ ఫైనాన్స్, ఆయిల్ ఫెడ్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, తదితరులు.



# సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మేడారంలో ప్రారంభమైన మంత్రివర్గ సమావేశం

- చరిత్రలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మేడారంలోని హరిత హోటల్ లో తెలంగాణ మంత్రివర్గ సమావేశం ప్రారంభమైందిసీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ కొనసాగుతోందిహైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం జరగడం చరిత్రలో ఇది మొట్టమొదటిసారిమేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క- సారలమ్మ సన్నిధిలో కేబినెట్ సమావేశం నిర్వహించాలని రేవంత్ రెడ్డి నిర్ణయించిన సంగతి తెలిసిందేఈ భేటీలో ప్రధానంగా 22 అంశాలపై మంత్రివర్గం చర్చించనున్నట్లు సమాచారంమున్సిపల్ ఎన్నికలు, జిల్లాల పునర్విభజన, గోదావరి, కృష్ణా పుష్కరాలు వంటి వాటిపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.కేబినెట్ భేటీకి ముందు సీఎం మేడారం పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.మహాజాతర భద్రతా ఏర్పాట్ల గురించి పోలీసులను వివరాలు తెలుసుకున్నారుసీసీ కెమెరాలు, ఏఐ టెక్నాలజీని వినిగించడం వాటి పనితీరును ఉన్నతాధికారులు సీఎంకి వివరించారు.



# తెలుగు జాతి హృదయాల్లో చిరస్మనీయుడు ఎన్టీఆర్

- చెరువుపల్లి గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు మామిడి నాగయ్య

**నీలగిరి వార్త/ జనవరి 18/ మిర్యాలగూడ**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ముందుకు సాగిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ నాయకులు మామిడి నాగయ్య కొనియాడారు చెరువుపల్లి లో ఎన్టీఆర్,తెలుగుదేశం అభిమానులు, ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అభిమానులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్నె తగ్గని కీర్తి, జనం మరవని ఖ్యాతి స్వర్గీయ నందమూరి తారకరామారావుది అన్నారు, తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థని రద్దుచేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలుగు జాతి ఆత్మ గౌరవాని ప్రపంచపు నలు దిశలా చాటి చెప్పిన ఘనత.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని మామిడి నాగయ్య కొనియాడారు. కార్యక్రమంలో, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం





- వరంగల్ నగరంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు.
- నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ శ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పోచం మైదాన్ సర్కిల్లో అన్నగారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఏ విధంగా వరంగల్ చౌరస్తాలో అన్నగారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది తర్వాత అండర్ బ్రిడ్జి ప్రాంతంలో ఇసుక లడ్డ దగ్గర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చిలువేరు రవీందర్ గారు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన గొప్ప నాయకుడు మహనీయుడు మహానుభావుడు నందమూరి తారక రామారావు గారు తెలంగాణలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థ ఉన్న రోజుల్లో అన్నగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండలి వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన నాయకుడు ఎన్టీఆర్ పేద ప్రజలకు వృద్ధులకు పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి మొదటగా 35 రూపాయల పెన్షన్ ఇచ్చినాడు 2 రూపాయలకే కిలో బియ్యం కంట్రోల్ షాపులపై ధోతి చీర రైతులకు ఉచిత కరంటూ ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన కు మహిళలకు విద్యలో రాణించాలని పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించినాడు పేద ప్రజలకు పక్క ఇండ్ల నిర్మాణం చేపట్టినాడు ఇలాంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను తీసుకువచ్చిన నాయకుడు అన్న నందమూరి తారక రామారావు అన్న బీసీలను చైతన్యపరిచి రాజకీయ అధికారంలో భాగస్వామ్యం చేసినారు ఎస్సీ ఎస్టీ మైనార్టీలను ముందుకు తీసుకు వెళ్ళినాడు ఈరోజు ఏ పార్టీ వారు అమలు చేసిన కార్యక్రమాలైనా ఆరోజు అన్న నందమూరి తారక రామారావు మొదలుపెట్టినవే అక్షర సత్యం ఈ ఒక్క అన్నదాన కార్యక్రమంలో దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నాయకులు చిలువేరు రవీందర్, సింగారపు దేవేందర్ రాజుగారు ఏలుగు వెంకటేశ్వర్లు, శిరబోయిన రాజు, కాంద్రాతి రాజు, పోలేపాక సాయి కుమార్, బజ్జూరి వీరేశం, కాంద్రాతి శ్రీకాంత్, కాంద్రాతి చిన్న రవి, బేరా సాంబయ్య, బరిగెల ప్రభాకర్, పిట్ట సత్యనారాయణ, సింగారపు మురళి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం







- సీఎం రేవంత్ రెడ్డి
- నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్వేందుకు చర్యలు
- 108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన- 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన- 45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన- 25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం
- 19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం
- ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు
- శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**ఖమ్మం (ఏదులాపురం), నీలగిరి వార్త ప్రతినిధి జనవరి- 18:**

విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు. పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను, మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు. అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందని, ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని, విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం, ఒక కుటుంబం జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని, కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు, సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు. విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని, ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని , దీనికి సహకరించిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మంచి నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మాఘ అమావాస్య సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పలు ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు..పట్టణంలోని శ్రీ గంగా భవని కళ్యాణ మహోత్సవంలో మరియు శ్రీ మడేలేశ్వర వారి కళ్యాణ మహోత్సవం పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..వేములవాడ రూరల్ మం డలం నాగయ్యపల్లి గ్రామంలో మాఘ అమావాస్య సందర్భంగా శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి వారి జాతర మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు













**రామప్ప స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది**

వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలోని శ్రీ రామప్ప రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారువారికి ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు..స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలనీ వేడుకొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు

- బయలుదేరుతున్న ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో.
- ఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో 18 జనవరి 2026న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వెళుతున్న ఏఐటీయూసీ జిల్లా కార్మికులు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా చేసి కార్మికులు సాధించి తెచ్చుకున్నటువంటి కార్మిక చట్టాలను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వము నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోట్లను వెనీక్కి తీసుకోవాలని ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలు బడా బూర్జువా పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకువచ్చారు పేదల సంక్షేమాన్ని మరిచికేంద్ర ప్రభుత్వం. రికార్డు తేగాని డొక్కా నిండని పరిస్థితులు కళ్ళకు కొట్టొచ్చినట్టుగా అగుపడుతున్నాయి కని నరేంద్ర మోడీ ప్రభుత్వం వాడా బూర్జువా పెట్టుబడిదారులకు కొమ్ముకాసే విధంగా వారికి అనుకూలంగా ఉండే విధంగా ఈ చట్టాలను తీసుకురావడం జరిగింది ఈ చట్టాలను వెనికి తీసుకోవాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ (కాంగ్రెస్ )ఏఐటీయూసీ మరియు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దశాబ్దాలుగా పోరాటాలు నిర్వహిస్తోంది అని సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగస ఖమ్మంలో భజరుగుతుంది. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) పుట్టి100 సంవత్సరాల చరిత్రలో పేద ప్రజలకు అండగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పేదల సమస్యలు, ముఖ్యంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు, సాగు భూములు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నడుపుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దేశంలో వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతూ నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక




పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని, 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు, శ్రేణులు లక్షలాదిగా తరలివస్తున్నరు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం . రాష్ట్రాల ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ లేనిపక్షంలో భారతదేశ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరినీ ఒక తాటి మీదికి తీసుకొచ్చి ఉద్యమాలు నిర్వహిస్తారని వారన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పుల రవి తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి సభ్యులు కలకోట్ల రాజు నాగవెల్లి శంకర్ చీఖీ×ఔ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి రహేళ జిల్లా నాయకులు భాస్కర్ల సతీష్ సంధ్యారాణి లావణ్య రజిత శోభ మధుసూదనా చారి యోగానంద చారి పద్మ సుభాషిని విక్టోరియా రమేష్ సుజాత కవిత వరలక్ష్మి పీహెచ్ స్వరూప జి స్వరూప ఏ రజిత హరీష్ ఐలయ్య తాళ్ల పెల్లి శోభ హోలియా ఎండి సర్వర్ మున్ని హేమలత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా!

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 18:**

అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులుడ ఆత్మీయ ఆతిథ్యండ సంప్రదాయ పరిమళండ ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు.

**సీఎం ఫిదా**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. "భోజనం అదిరిందిడ ఆతిథ్యం మెరిసింది" అన్నట్టుగా సాగిన ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసుడనోరూరించే రొయ్యల ఇగురుడచేపల కూరడ అదిరిపోయే మటన్ ఫ్రైడప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు. దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు.

**వంటింటిని పర్యవేక్షించిన మంత్రి సతీమణి మాధురి**

ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు.

**మాంసాహారం... శాఖాహారం రెండూ విశేషమే**



మాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్ కొబ్బరి ఇగురు, పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**శాలువా సత్కారం...హస్తకళా బహుమతి**

భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, హస్తకళా పెయింటింగ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బహూకరించారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

-ఫోటోకి పూలమాలవేసి జెండా ఆవిష్కరించిన నర్సింగ్ సుధాకర్

**అన్నపురెడ్డిపల్లి,జనవరి 18, నీలగిరి వార్త న్యూస్:-**

పెంట్లం గ్రామంలో మెయిన్ సెంటర్ నందు అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కట్రం స్వామి దొర ఆదేశాల మేరకు నర్సింగ్ సుధాకర్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఏంటి రామారావు 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సింగ్ సుధాకర్ స్వర్గీయ ఎన్ టి రామారావు ఫోటోకి పూలమాలవేసి జెండా ఆవిష్కరణ చేసారు నర్సింగ్ సుధాకర్ మాట్లాడుతూ హిందుత్వమే తన ఊపిరిగా, తెలుగోడి సత్తాను దేశానికి చాటిన మహానాయకుడు నందమూరి తారకరామారావు సినిమా రంగంలో నవరసాలకు ప్రతిరూపంగా నిలిచిన ఆయన, రాజకీయ రంగంలో మాత్రం తెలుగువారి ఆత్మగౌరవానికి అర్థంగా నిలిచారు. తెలుగువాడు రాజకీయంగా తక్కువ కాదు, పరిపాలనలోనూ తనదైన ముద్ర వేయగలడని నిరూపించడానికి ప్రత్యేక పార్టీని స్థాపించారు "తెలుగువాడి ఆత్మగౌరవం" అనే నినాదం అప్పటి సమాజంలో ఒక ఉద్యమంగా మారింది. గ్రామ గ్రామానా, వీధి వీధినా ఆయన పేరు మారుమోగిందిసామాన్యుడికి రాజకీయాల్లో చోటు కల్పించిన నాయకుడు ఆయన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన పాలన ప్రజాహితానికి అద్దంపట్టింది. రూ.2కే బియ్యం పథకం, గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం, పేదల సంక్షేమమే కేంద్రంగా పాలన సాగింది. రాజకీయం అంటే అధికారానికి కాదు, బాధ్యతకు ప్రతీక అని ఆయన నిరూపించారు. పరిపాలనలో ఆయన చూపిన సాహసం, నిర్ణయాల్లో చూపిన ధైర్యం ఇప్పటికీ ఆదర్శంగానే నిలుస్తున్నాయి.నటనలో దేవుడిగా పూజింపబడిన ఆయన, రాజకీయాల్లో మాత్రం ప్రజల మధ్యనే ఉండే నాయకుడుఆయన మాటలో నమ్మకం, ఆయన చూపులో ధైర్యం, ఆయన పాలనలో ప్రజాస్పర్శ స్పష్టంగా కనిపించేదిఅందుకే ఆయన కేవలం నాయకుడు కాదు ఒక యుగంఈ రోజు ఆయన వర్ధంతి సందర్భంగా,తెలుగుజాతి గర్వాన్ని ఆకాశానికెత్తిన మహానాయకుడికి ఘన నివాళులు.ఆయన ఆశయాలు, ఆయన ఆత్మగౌరవ సందేశం తరతరాలకు స్ఫూర్తిగా నిలవాలితెలుగువాడి చరిత్రలో ఆయన పేరు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుంది అని అన్నారుఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు, గ్రామ అధ్యక్షుడు నర్సింగ్ విక్కీ, వల్లెపు వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కారం శివ, ఉప సర్పంచ్ తేజవత్ వస్రం,భూపతి నరసింహారావు,వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు టిడిపి మరియు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఎస్పీ పోటీ

## - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 18 :**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య వెల్లడించారు.ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా మంథని, పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపాలిటీల్లోని అన్ని కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలకు బీఎస్పీ అభ్యర్థులను రంగంలోకి దించుతున్నట్లు ప్రకటించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను వంచించాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను దారుణంగా మోసం చేసిందని దుయ్యబట్టారు.ఈ అగ్రకుల పార్టీలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు,కార్యకర్తలకు ఎన్ని కల్లో సముచిత స్థానం కల్పిస్తామని రాజనర్సయ్య పేర్కొన్నారు.సామాజిక న్యాయం బీఎస్పీతోనే సాధ్యమని,ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ




కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పేగ నరేష్,జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్,రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ జింక ఉదయ్,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బోంకురి దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,సీనియర్ నాయకురాలు కడావేర్ల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలం మీసన్పల్లి గ్రామానికి చెందిన బోండ్ల శ్రీనివాస్ గారు నిన్న సాయంత్రం ప్రమాదావశత్తు తన పొలంలో చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్నీ తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ వారి ఇంటికి వెళ్లి అంత్యక్రియలకు హాజరై భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అడంగా ఉంటానని భరోసానిచ్చారు. ఇటువంటి పరిస్థితి ఎవరికీ రావొద్దని తీవ్ర మనోవేదనకు గురయ్యారు, పొలాలకి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలియచేశారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ను ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, శ్రీ కాలభైరవ స్వామి టెంపుల్ చైర్మన్ చింతల శంకర్ నేత, యువజన విభాగం జిల్లా ఇంచార్జీ శ్రావణ్ కుమార్ గౌడ్, పద్మ శ్రీకాంత్, విద్య సాగర్,వినోద్ గౌడ్, సాయిబాబా, నాగం గోపి, సంజీవులు, శివ, పప్పు వెంకటీ, తిరుపతి, అశోక్, బీసీ నాయకులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# స్వయంగా ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ , కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు మల్లికార్జున పటేల్ తడ్వాయి మండలం సంటాయిపేట గ్రామంలోని భీమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన మాఘ అమావాస్య మహా జాతరలో భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు, ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా జీవించాలంటూ దేవుడిని ప్రార్థించారు.తదనంతరం ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు స్వయంగా పాల్గొని భక్తులకు అన్నం వడ్డించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం భక్తుల్లో విశేషమైన ఆనందం, ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయంలో వంటశాల (కిచెన్ షెడ్) నిర్మాణం అవసరం ఉందని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా, దానికి స్పందించిన మదన్ మోహన్ గారు ఆలయ వంటశాల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎల్లప్పుడూ ప్రజల అభ్యుదయంతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉన్న నేతగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మరోసారి ప్రజల మనసులు గెలుచుకున్నారు.



# నేత్రపర్వంగా గంగ భవాని ఆలయ వార్షికోత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలోని బిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర గంగా భవాని ఆలయ 68వ వార్షికోత్సవం ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం అలంకరణ మధ్యాహ్నం సాయంత్రం చంద్రమౌళీశ్వర గంగాభవాని కళ్యాణోత్సవం జరిపారు ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా భక్తుల కోలాటం జరిగింది ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి కళ్యాణ మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి బోనాల సమర్పణ, తెప్పోత్సవం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ అధ్యక్షుడు చంద్రి సత్యనారాయణ, సంఘ సభ్యులు, గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అనిల్ పటేల్ సిధావర్ స్వరూప రాణి దంపతులను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

- శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక ప్రముఖ వ్యాపారవేత్త నిజామాబాద్ వాస్తవ్యులు అనిల్ పటేల్ సిధావర్ స్వరూప రాణి దంపతులకు అందజేసి ఘనంగా సన్మానించిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1 ఫిబ్రవరి తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో దివ్యశ్రీ,,లావణ్య శృతి శ్రీ వెంకటేశ్వర గోల్డ్ అండ్ సిల్వర్ వారు తదితరులు పాల్గొన్నారు.





## మనువాడ లో సితార ప్రైవేట్ హాస్పటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహిణ

- మానువాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని మానువాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో సితార ప్రైవేట్ హాస్పటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి చెవి, ముక్కు, గొంతు మరియు అన్ని రకాల జనరల్ సంబంధిత టెస్టులు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జనగాం జితేందర్, వార్డు సభ్యులు ఈరవేణి రమేష్ గంగాధర రాజలింగం, జనగాం లక్ష్మన్, శ్రీధర్, పర్శరాము, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## జనసేన పార్టీలో ఆశవాహుల జోరు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీకి రోజురోజుకి ఆశావాహుల సంఖ్య పెరుగుతుంది. ఒక్కోవార్డు నుండి ముగ్గురుని నలుగురు అభ్యర్థులు టికెట్ ఆశిస్తున్నారు. పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటికే అమరావతికి చేరుకొని జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోకలిసి ఎందుకు వెళ్లినట్లు సమాచారం దాదాపు 15 మంది ఆశావాహులు వెళ్ళినట్లు సమాచారం గతంలో వీరు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో ఉన్నట్లు సమాచారం వీరందరినీ చిరంజీవి ప్రజా సేవ సమితి మెదక్ జిల్లా రామాయంపేట కుచెందిన సీనియర్ అభిమాని వీరిని పవన్ కళ్యాణ్ దగ్గరికి తీసుకెళ్లినట్లు సమాచారం.






## మామిడిపల్లిలో ఘనంగా మాఘ అమావాస్య జాతర ప్రారంభం

## మెట్ల పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం, మామిడిపల్లి కోనరావుపేట మండలం లో మాఘ అమావాస్య జాతర ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం ఉదయం 6:45 నిమిషాలకు మెట్ల పూజతో జాతరను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ నీయులు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఉదయాన్నే పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి మండపంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి ఎంపీడీవో స్నిఘా రెడ్డి ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, వైద్య బృందం పాల్గొన్నారు జాతరకు విచ్చేసే వేలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు, సీసీ కెమెరాలు, మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయాన్ని రంగురంగుల పూలతో అలంకరించడంతో పాటు విద్యుత్ దీపాలు, స్వామివారి చిత్రాలతో ఆలయం పరిసర ప్రాంతాలు మరియు సమీప కొండలను సుందరంగా తీర్చిదిద్దారు జాతర ఏర్పాట్లు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.







## పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

- పద్మశాలి సంఘంలో పట్టణ అధ్యకులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప రామకృష్ణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

స్థానిక పద్మశాలి సంఘంలో పట్టణ అధ్యకులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీ వారికి సిలపలకల ప్రారంభశీ అలవాటుగా మారింది గుడి పనులు తలుపులు మూసి అంతర్గతంగా పనులు ఏమి నిధులు ఉన్నాయని తవ్వకాలు చేస్తున్నారా అని మండిపడ్డారు రోడ్డు వెడల్పు అని ఇండ్లు కూలగొట్టి 10 నెలలు కావస్తున్న ఎందుకు నత్త నడక సాగుతుంది అని అన్నారు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు మరో ముఖ్య అతిది చెన్నమనేని వికాస్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కపట నాటకం ప్రజలకు అర్థమైందని దేశం ధర్మ రక్షణ ద్యేయంగా ప్రజలు రాజన్న క్షేత్రం లో మున్సిపల్ జెండా ఎగరవేసెందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,, ఉపాధ్యక్షులు బండ మల్లేశం,,ఎఎ మోర్చా జిల్లా అధ్యక్షులు సశీటి మహేష్, సశీటి అంజిబాబు,, కోలా కృష్ణ స్వామి,వైభవ్ బాలరాజు రేగుల రాజ్ కుమార్,, రేగుల సంతోష్ బాబు, గడ్డమీద శీను, వివేక్ మహంకాళి శ్రీను ముఖ్య నాయకులు పట్టణ కమిటీ సభ్యులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు







## విద్యా వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

### - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం హయాంలోనే విద్యా రంగానికి పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని డైరీ టెక్నాలజీ కాలేజీలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూగతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో రెండే రెండు డైరీ కాలేజీలు మంజూరయ్యాయని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి కామారెడ్డిలో కాగా, రెండోది తిరుపతిలో ఏర్పాటైందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ పాల ఉత్పత్తి రంగంలో నిపుణులను తయారు చేయడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కామారెడ్డి డైరీ కాలేజీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది నుంచే పీజీ కోర్సు ప్రారంభం డైరీ టెక్నాలజీ కాలేజీలో పీజీ కోర్సును తీసుకురావడానికి ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. రాబోయే విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకు ంటామని స్పష్టం చేశారు. మౌలిక సదుపా యాల కల్పన కళాశాల ఆవరణలో విద్యా ర్థులకు, సిబ్బందికి ఇబ్బందులు కలగ కుండా రూ. 35 లక్షలతో సిసి రోడ్ల పనులకు శ్రీకారం



చుట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో కళాశాలను అభివృద్ధి చేస్తామని ఆయ న హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఎప్పుడూ పేద విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే కృషి చేస్తుంది. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.

## కామారెడ్డి అభివృద్ధికి నా తుదిశ్వాస వరకు పాటుపడతా: షబ్బీర్ అలీ

### - ఎమ్మెల్యే ధ్యాస ప్రోటోకాల్‌పైనే.. నా ధ్యాస అభివృద్ధిపైనే!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి ప్రజల దాహార్తిని తీర్చడం కోసం గతంలోనే 120 కిలోమీటర్ల దూరం నుండి గోదావరి జలాలను తీసుకువచ్చాను. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసి మళ్లీ కామారెడ్డికి నీటి కష్టాలు తెచ్చింది“అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో రూ. 1.35 కోట్లతో సీసీ రోడ్లు, పార్కు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ ,కామారెడ్డికి 25 ఏళ్ల వరకు నీటి కష్టాలు రాకుండా నేను ఎంతో కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు మంజూరు చేయించామని, దీనివల్ల రాబోయే 25 ఏళ్ల వరకు కామారెడ్డి పట్టణానికి తాగునీటి ఇబ్బందులు ఉండవని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ పేరు కోసం పనిచే యలేదని, ప్రజల కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రోటోకాల్ రాజకీయాలపై విమర్శలుస్థానిక ఎమ్మెల్యే రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గడిచిన రెండేళ్లుగా ఎమ్మెల్యే సహకారం కోసం వేచి చూశాను. కానీ ఆయనకు అభివృద్ధి కంటే ప్రోటోకాల్‌పైనే ఎక్కువ ధ్యాస ఉంది. అభివృద్ధి జరుగుతున్న చోట 14 గ్రామాలపై విజిలెన్స్ విచారణకు ఫిర్యాదు చేయడం ఆయన వైఖరికి నిదర్శనం“ అని మండిపడ్డారు. అధికారులు శంకుస్థాపనల కోసం సమయం అడిగితే మహారాష్ట్ర, ఢిల్లీలో ఉన్నానని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కొడంగల్‌తో సమానంగా నిధులుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఆయన నియోజకవర్గం కొడంగల్‌కు ఇచ్చే నిధుల్లో సగం అయినా కామారెడ్డికి ఇవ్వాలని కోరానని, దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కొడంగల్‌తో సమానంగా నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని షబ్బీర్ అలీ వెల్లడించారు.

**ప్రస్తుత అభివృద్ధి పనుల వివరాలు:**

ఇందిరా గాంధీ స్టేడియం: రూ. 9 కోట్లతో



ఆధునీకరణ.

**వార్డుల అభివృద్ధి:**

పట్టణంలోని ప్రతి వార్డుకు రూ. 50 లక్షల చొప్పున మొత్తం రూ. 26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల నిర్మాణం.

15వ వార్డు: రూ. 1.35 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు. ఈరోజు ప్రారంభం ఇచ్చామని అన్నారు. అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టండి“ఇక్కడ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్‌ను ఓడించారు, ప్రస్తుత సీఎంను మూడో స్థానంలో నిలిపారు. కానీ అభివృద్ధి మాత్రం ఆగదు. శిలాఫలకాలు ేయనివ్వక పోయినా, అడ్డంకులు సృష్టించినా కామారెడ్డిని అభివృద్ధి చేసి తీరుతా“ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ ఇన్‌ఛార్జ్ పదవిలో ఉన్నప్పటికీ, తన సొంత గడ్డ అయిన కామారెడ్డి అభివృద్ధి కోసం నిరంతరం తాపత్రయపడతానని షబ్బీర్ అలీ పునరుద్ఘాటించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు - పాలకుర్తి తిక్కా రెడ్డి

**మంత్రాలయం, జనవరి 18**
**నీలగిరి వార్త**

కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలందరూ అన్నా అని ముద్దుగా పిలుచుకునే స్వర్గీయ నందమూరి రామారావు వర్ధంతి వేడుకలను పార్లమెంటు జిల్లా మాజీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కా రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లోని తెదేపా మండల అధ్యక్షుడు పన్నగ వెంకటేశప్ప స్వామి స్వగృహంలో నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కరెడ్డి మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించారు. సినీ ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన అన్న ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదత్తుడు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన వ్యక్తి కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన అందించిన వ్యక్తి నందమూరి తారక రామారావును వారు కొనియాడారు.



ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు పన్నగ వెంకటేశప్ప స్వామి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, మైనార్టీ జిల్లా కార్యదర్శి వగరూరు అబ్దుల్ సాబ్,సుంకప్ప, కర్నూలు పార్లమెంటు బీసీ జనరల్ సెక్రటరీ నరసింహ, సూగూరు మాజీ సర్పంచ్ కురువ ఈరన్న,యేబు,చిన్న బీమా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ కార్పొరేషన్ కి నిధులు కేటాయించాలి

**- ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్...**

**కర్నూలు జిల్లా వార్త 18**

కర్నూల్ టౌన్ అంబేద్కర్ భవనుకు చేరుకున్న సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మాదిగలకు ఒక్క రూపాయి కూడా మాదిగ కార్పొరేషన్ నుంచి నిధులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత మాదిగలకు మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీని గెలిపించడం కోసం కీలకమైన పాత్ర పోషించింది మాదిగలేనని అన్ని రంగాల్లో వెనకబడిన ఈ మాదిగలకు నిరుద్యోగ మాదిగ యువతకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే 2026 సంవత్సరం ఫిబ్రవరిలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేసి నిరుద్యోగ యువతని ఆదుకోవాలని పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు అదే సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయనీ, మాదిగల పైన ప్రత్యేకించి దాడులు జరుగుతున్న ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడంలేదని గత ప్రభుత్వం మాదిరిగానే జరిగితే తిరిగి మళ్ళీ జగన్ ప్రభుత్వాన్ని గెలిపించే అవకాశాలు లేకపోలేదని మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి స్పందించి అటు అన్యాక్రాంతం అవుతున్న భూముల విషయంలో కానీ మాదిగలపై జరుగుతున్న దాడుల విషయంలో గాని సంక్షేమ పథకాల అమల తీరులో గాని సత్వరమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వరరావు మాదిగ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ భవన్ కి రాష్ట్ర పర్యటన భాగంలో చేరుకున్న సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ విజయ్ మాదిగ మాదిగ టైలర్



రాముడు మాదిగ జయన్న మాదిగ, నగేష్ , ప్రకాష్ ఇలా తదితర నాయకులందరూ కలిసి మాదిగల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని వెంకటేశ్వరావు మాదిగ తెలిపారు, కర్నూలు జిల్లాఏపి ఎమ్మార్పీఎస్ నాయకులు అంతా కలిసి చర్చించి కర్నూలు జిల్లాలో జరుగుతున్న మాదిగల సమస్యల మీద కూడా చర్చించడం జరిగింది. ఇది త్వరలోనే కర్నూలు జిల్లా నుంచి మాదిగల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి అనేక విషయాల్లో కార్యచరణ రూపంలో గానీ భవిష్యత్తులో మాదిగలకు ఇక్కడ మేలు జరిగే విధంగా ఉండాలంటే సంఘటత శక్తిగా ఉండాలని ప్రభుత్వం దృష్టికి ప్రతి విషయాన్ని తీసుకెళ్లాలని సందర్భంగా కలిసి కూర్చొని తీర్మానించడం తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలం మీసంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోండ్ల శ్రీనివాస్ నిన్న సాయంత్రం తన పొలంలో ట్రాక్టర్ తో కేజీవిల్ కొట్టే సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి మరణించారు. స్థానికులచే సమాచారం అందిన వెంటనే శ్రీనివాస్ గారి అంత్యక్రియలకు హాజరై పూల మాల వేసి సంతాపం తెలిపిన ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ గారు. తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.









# ఎమ్మిగనూరు జిల్లా కోసం 15వ రోజున రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్న జేఏసీ నాయకులు

**ఎమ్మిగనూరు నీలగిరి వార్త18**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 15వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షను ఉద్దేశించి జేఏసీ నాయకులు రంగయ్య, సుమాల చార్లెస్, చిన్ని ప్రసాద్,రాజేష్,తాలూకా అధ్యక్షుడు పుట్టపాశం మారెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, ఆదోనిని కేవలం రెండు మండలాలు గా మాత్రమే విభజించడం జరిగింది. కాబట్టి ఆదోని జిల్లాగా ప్రకటించలేదు కాబట్టి కనీసం ఎమ్మిగనూరునైనా జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు జిల్లా అయితే మంత్రాలయం మరో రెండవ తిరుపతిగా అభివృద్ధి చెందవచ్చు కాబట్టి ప్రజలందరూ దీనిని గమనించి ఎమ్మిగనూరు జిల్లాకు మద్దతు ఇవ్వాలని కోరారు అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలోచన చేసి ఎమ్మిగనూరు జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే మహా పుణ్యక్షేత్రమైనటువంటి మంత్రాలయం ఎమ్మిగనూరుకి ప్రక్కలోనే ఉంది కాబట్టి వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు నిండుగా ఉన్నాయి. ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ ప్రజల ఆకాంక్ష కోరిక మేరకు ఎమ్మిగనూరు జిల్లాకు ప్రజలందరూమీ సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని తెలియ చేశారు. ఆదోనిని జిల్లాగా ప్రభుత్వం ప్రకటించలేదు కాబట్టి కనీసం ఎమ్మిగనూర్ ని అయినా జిల్లా ప్రకటిస్తారని నెపంతో ఎమ్మిగనూర్లో రిలే నిరాహార దీక్షలు 15వ రోజు కూడా కొనసాగించడం జరిగింది. అలాగే ఎమ్మిగనూరు లో దాదాపు 3,000 నుండి 4000 ఎకరాల దాకా ప్రభుత్వ భూములే ఉన్నాయి. కాబట్టి అభివృద్ధికి చాలా



తొందరగా వేగంగా పూనుకుంటుందని తెలియజేశారు. అలాగే ఐదు నియోజక వర్గాలను కూడా అభివృద్ధి చేయాలని నెపంతో ఏ ఒక్క ప్రాంతం కూడా వెనకబడకూడదని ఉద్దేశంతోనే ఈ రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది కాబట్టి ఈ ఐదు నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచన చేసి ఎమ్మిగనూరు జిల్లా కోసం మీరు సంపూర్ణ మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్, రాజోలప్ప, చిన్ని ప్రసాద్, పార్లపల్లె లక్ష్మణ్ మరియు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు పుట్టపాశం మారెప్ప గారు మరియు పెద్దమరివీడు గ్రామస్తులు, గోపాల్, రాము,రంగన్న,రఘు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు

**- టీడీపీ పార్టీ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు**
**- చింతలకోటి రామస్వామి గౌడ్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు చింతలకోటి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పండ్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతలకోటి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం జీవితాంతం ఆలోచించి పనిచేసిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. సామాన్య ప్రజలకు గౌరవం కల్పించిన ఎన్టీఆర్ పాలన దేశ రాజకీయాల్లోనే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల భాస్కర్, లాల శ్రీనివాస్, అవుట భూమలింగం, తుము రాజు, సుంకపాక కార్తిక్, ఏరెల్లి నరసయ్య, అనిల్ మధు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దశదిశలా చాటిన మహనీయులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం తాళ్లపూడి మండలం పెద్దెవం గ్రామంలోని సెంటర్ నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి కొవ్వూరు ఏ.ఎం.సి వైస్ చైర్మన్ రేకపల్లి మంగమణి, మాజీ ఎంపిటిసి ముత్యాలరావు లు పూల మాలలు టిడిపి నాయకుడు సిద్దా దుర్గారావు ఏఎంసీ చైర్మన్ వైస్ రేఖపల్లి మంగామణి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కోడి శంకరం మలకపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు బోడపాటి గంగరాజు బోడపాటి కాశీ తిగిరిపల్లి కనక రత్నం తిగిరిపల్లి సంక్రు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# వేములవాడలో బాలుడు మిస్సింగ్కామారెడ్డిలో ప్రత్యక్షం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వేములవాడ బస్టాండ్‌లో మిస్సైన బాలుడు కామారెడ్డి బస్టాండ్‌లో ప్రత్యక్షమయ్యాడు. ఘటనకు సంబంధించిన వివరాలను కామారెడ్డి పట్టణ సీఐ నరహరి వెల్లడించారు. వేములవాడ బస్టాండ్‌లో మిస్సైన బాలుడు కామారెడ్డి బస్టాండ్‌లో ప్రత్యక్షమయ్యాడు. కామారెడ్డి పట్టణ సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం అచ్యుత్ కుమార్ అనే మూడేళ్ల బాలుడితో కలిసి కుటుంబ సభ్యులు వేములవాడ బస్టాండ్ వద్ద బస్సు కోసం వేచి చూస్తున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా అచ్యుత్ కామారెడ్డి వైపు వస్తున్న బస్సు ఎక్కి కామారెడ్డికి వచ్చాడు. తమ కుమారుడు కనిపించకపోయేసరికి వేములవాడ పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన వేములవాడ పోలీసులు బస్టాండ్, పరిసర ప్రాంతాలలో వెతికినా బాలుడి ఆచూకీ లభించలేదు. దాంతో బాలుడి ఫోటోను కామారెడ్డి పోలీసులకు చేరవేశారు. దాంతో కామారెడ్డి బస్టాండ్‌లో వేములవాడ నుంచి వచ్చిన బస్సుల వద్ద వెతకడంతో అచ్యుత్ కుమార్ పోలీసులకు కనిపించాడు. వెంటనే తల్లిదండ్రులను కామారెడ్డి పోలీస్‌స్టేషన్ కు పిలిపించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.




# డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పోటీ పరీక్ష

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం లో రిటైర్డ్ టీచర్ యంటపల్లి ఆనంద్ ఇంటి వద్ద అమ్మానాన్న అంబేద్కర్ అవార్డు పేరిట జరిగిన పోటీ పరీక్షల్లో ప్రథమ విజేతగా చింతలపూడి వాస్తవ్యులు బ్లెస్సింగ్ మోజెస్ నిలిచారు. ద్వితీయ బహుమతిగా భీమడోలు వాస్తవ్యులు మద్దాల ప్రసాద్ తృతీయ బహుమతి కొవ్వూరు వాస్తవ్యులు వై.సౌజన్య తీసుకున్నారు. సుభశ్రీ, ఐశ్వర్య, జయ, మణి కన్సిలేషన్ బహుమతులు పొందారు. ప్రముఖ న్యాయవాది మద్రి బాబ్జి బీఎస్పీ జిల్లా ప్రెసిడెంట్ పట్టాల విజయ్ కుమార్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగ సుబ్బారావు స్టేట్ జనరల్ సెక్రెటరీ చిత్ర సేన్, రమేష్ ప్రభాకర్ రావు రవికుమార్ చేతుల మీదగా బహుమతులు ప్రధానం ఈ కార్యక్రమానికి రామ్మోహన్ రావు దుర్గాప్రసాద్ సహకారం అందించారు.



# తెలుగు వారు గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడిలో సీనియర్ టీడీపీ నాయకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నామన పరమేశ్వర రావు అద్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుక జరిగింది . ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి వ్యవస్థాపకులు మాజీ సీఎం నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం తాళ్లపూడిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమం మహిళల అభ్యున్నత కోసం కృషిచేసిన అని తెలుగువారు గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్ అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు కేదార్, మైగాపుల సంపతి, గుండుబాగుల ప్రసాద్ , కదలి కిరణ్, అనంతం రాజశేఖర్, పలువురు వార్డు నెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు

**మంత్రాలయం, జనవరి 18 నీలగిరి వార్త**

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మంత్రాలయం మండల కేంద్రంలోని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతికి, ఆంధ్రప్రదేశ్‌కు దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు వచ్చాయంటే అది ఎన్టీఆర్ వలనేనని మల్లీశ్వరి సినిమా నుంచి దాదాపు 250కు పైగా చిత్రాల్లో నటించి,కొన్ని పాత్రల్లో దేవుడిగా నటించి, చివరికి ప్రజల మనసుల్లో దేవుడిగా నిలిచారని కొనియాడారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ప్రశంసిస్తూ పార్టీని భుజాన వేసుకుని, అంతకు రెట్టింపు స్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. వచ్చే ఎన్నికల వరకు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి, గర్వంగా ప్రజల వద్దకు ఓటు అడగడానికి వస్తానని, పిచ్చి వాళ్ల మాటలు వినకుండా, అందరం కలిసి ఐక్యంగా ముందుకు పోదాం అంటూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలోని ఆర్యవైశ్య వృద్ధ ఆశ్రమానికి చేరుకొని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్



రెడ్డి, కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ రాములమ్మ, అశోక్ రెడ్డి, మంత్రాలయం టౌన్ ఇంచార్జ్ వరదరాజులు, లక్ష్మయ్య, చావిడి వెంకటేష్,డీసీ తిమ్మప్ప, హనుమంతు, రాఘన్న, గోపాల్, భాస్కర్ రెడ్డి, పవన్, వేమి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారు గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు టిడిపి వ్యవస్థాపకులు మాజీ సీఎం నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమం మహిళల అభ్యున్నత కోసం కృషిచేసిన అని తెలుగువారు గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్ అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లా నాగరాజు బీసీ సెల్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ కామన బుల్లి రాజు కామన రవి బుడిగిన రత్నం రాజు తదితరులు పాల్గొన్నారు.




# పేదల సంక్షేమం మహిళా అభ్యున్నత కోసం ఎన్టీఆర్ కృషి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు మాజీ సీఎం నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన విగ్రహం వద్ద, సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేద ప్రజల సంక్షేమం మహిళల అభ్యున్నత కోసం కృషిచేసిన అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి పోసు బాబు వీరంశెట్టి రాంబాబు తాడిపూడి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# స్వప్రయోజనాల కోసమే సస్పెండ్ నాటకం

## కాంగ్రెస్ బహిష్కృత నేతలు పిల్లుట్ల బక్కయ్య,కట్టా వెంకట్ రెడ్డి, కోడూరు వెంకన్న

**మాడ్గులపల్లి జనవరి 18 నీలగిరి వార్త**

తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నాయకులు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకటరెడ్డి, కోడూరు వెంకన్న, లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో కర్ణం లింగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో మాడ్గులపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకు పోటీ చేసే అవకాశంకల్పించగా మంత్రి నిర్ణయానికి విరుద్ధంగా ప్రస్తుత సర్పంచ్ ఆరూరి నరేష్ నామినేషన్ వేయడం జరిగింద ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాను పోటీ నుండి వైదొలికి అరూరి నరేష్ కుసంపూర్ణమద్దతుప్రకటించడమేకాకుండా వ్యక్తిగతంగా రూ .లక్ష రూపాయలు ఖర్చు చేసిగెలిపించడంజరిగిందన్నారు. ఓడ ఎక్కినంత సేపు ఓడ మల్లయ్య, ఓడ దిగాక బోడ మల్లయ్య అన్న చందంగా స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్ ల ప్రవర్తన ఉందని పిల్లుట్ల బక్కయ్య ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భం గా పార్టీ ఇచ్చిన డబ్బులను కొందరు తమ వద్దనేఉంచుకొని కాలయాపన చేస్తుండగా లెక్కలు చెప్పమని ప్రశ్నించి నందుకే పొమ్మనలేక పొగబెట్టినట్లుతమపై సస్పెండ్ నాటకం ఆడుతున్నారన్నారు. గతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీకి మద్దతు తెలిపి ఓట్లు వేయించిన నాయకులపై ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాలనిఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమపై కావాలనే కొందరు స్వార్థపరులు జట్టుగా ఏర్పడి తమకు కోరగాని కొయ్యగా మారామనే నేపంతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం అనైతికమన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశామనే ఆరోపణలను ఖండించారు. దమ్ముంటే తమపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి తమను సస్పెండ్ చేసే అధికారం ఎవరికి లేదన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి మారే మండల కేంద్రానికి చెందిన కట్టా సిద్ధార్థ రెడ్డి పన్నిన కుట్రలో భాగమే కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకుల ను బహిష్కరించడం అన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నుండి తమను బహిష్కరిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని భేషరతుగా వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# మౌని అమావాస్య సందర్భంగా ముద్దసానమ్మ అమ్మవారి విశేష అలంకరణ భక్తులకు దివ్య అనుగ్రహం

**మార్కాపురం జిల్లాజనవరి 18 నీలగిరి వార్తా ప్రతినిధి**

టీ. మల్లికార్జున. శ్రీ శ్రీ శ్రీ ముద్దసానమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం మరియు పవిత్రమైన మౌని అమావాస్య సందర్భంగా అమ్మవారు అత్యంత విశేషమైన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పుష్పాలు, వస్త్రాలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించబడిన అమ్మవారి రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పవిత్ర సందర్భంగా అమ్మవారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంతో మునిగిపోయారు. అమ్మవారి కరుణా కటాక్షంతో తమ కుటుంబాలకు శాంతి, శ్రేయస్సు, సౌభాగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థనలు చేశారు. ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించగా, దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. మౌని అమావాస్య పర్వదినాన అమ్మవారి దివ్య దర్శనం భక్తులకు అపారమైన అనుగ్రహాన్ని ప్రసాదించిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



# ప్రజాకవి యోగి వేమన 660వ జయంతిని కెవిపిఎస్ ఎమ్మిగనూరు ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు.

**ఎమ్మిగనూర నీలిగిరి వార్త18**

తేది 19/01/2026. 1367 జనవరి 19న జన్మించారు. అతడు పుట్టి 660 సం. లో అడుగు పెడుతున్నాము. యోగి వేమన ప్రజాకవి 660 వ. జన్మదినాన్ని పునస్కరించుకుని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు,నా. దేవ సహాయం గారు మాట్లాడుతూ యోగి వేమన ప్రపంచంలోన కాలానుగుణంగా ప్రజల మనోభావాలను తెలుసుకొని. వేల పద్యాలు రాయడం జరిగింది. వాటిని లేద ఆ పద్యాలను 1839 సంవత్సరంలో జూ బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు వెలుగులోనికి వచ్చాయి. దాదాపు వేమన చనిపోయి 361 సంవత్సరాలు తరువాత బ్రౌన్ ఒక పుస్తక రూపంలో వెలుగులోకి తేవడం జరిగింది. యోగి వేమన సామాజిక, ఆర్థిక అంశాలను వ్యంగంగా సూటగా హాస్యస్పదంగా రచించడమే కాకుండా కులము, మతము,దేవుడు ఈ అంశాలపై దుర్మాడాడు. మారుతున్న విలువలను కొత్త, పాత ఘర్షలను కూడా కవిత్వం లో కనిపిస్తాయి. ఇలాంటి గొప్ప వ్యక్తులని ప్రజలు నాలుకలో స్థిరంగా ఉండాలని చెప్పి కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మండల కార్యదర్శి తిమ్మన్న, మండల అధ్యక్షులు చిన్నప్ప , జిల్లా నాయకులు కలుగట్ల రాజా రమేష్, కెవిపిఎస్ నాయకులు గుంటప్ప, కలుగట్ల వినోద్, సోగనూరు కుమార్, గంగన్న తది తరులు పాల్గొనీ జయప్రదం చేయడం జరిగింది.




# ఎన్టీఆర్ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శం

## - టీడీపీ పట్టణ అధ్యక్షులు తోట వెంకటేష్

**సుల్తానాబాద్, జనవరి-18 నీలిగిరి వార్త**

స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో పేద ప్రజల కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ప్రభుత్వ సుల్తానాబాద్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట వెంకటేష్ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముప్పై ఒకటవ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ప్రజలకు కార్యకర్తలకు స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట వెంకటేష్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు కేవలం తొమ్మిది నెలల సమయంలోనే పార్టీని ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని స్థాపించాడని, బీసీలకు అవకాశాలు ఇచ్చి రాజకీయ భిక్ష పెట్టిన మహానేత అంటూ కొనియాడారు. పేదల ఆకలి తీర్చడానికి బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



